# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు

Prajabhoomi Telugu Daily

www.prajabhoomi.com




సమాజంలో ప్రతిదీ తప్పుగా జరుగుతోందనే అభిప్రాయం పెరుగుతోంది


కడప | సంపుటి:01 | సంచిక:38 | బుధవారం | డిసెంబర్ 18, 2024 | ఎడిటర్:రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి | పేజీలు :8 | వెల:రూ 5/-

published from Kadapa, Vijayawada, Ananthapuramu, Eluru Circulated at AndhraPradesh & Telangana






# వీరేనా ప్రజాస్వామ్య వాదులు

-వీరితోనే ప్రజలు రక్షింప బడతారా..
-వీరే చట్ట సభల్లో ఉండ వలసింది..
-వీరు చెప్పిందే వేదమా
-వీరే శాసన కర్తలు..వీరేనా సమ సమాజ స్థాపకులు
-వీరికే నీతి లేకుంటే వీరేమీ చేస్తారు..
-ప్రజలు ప్రజాస్వామ్యమంటే అంత చులకనా...
-అధికారం కోసం ఎన్ని అడ్డదారులైనా తొక్కుతారా..
-మీ అధికారం కోసం ఎన్ని కూతలైనా కూస్తారా..
-మీకు అధికారం అన్నది శాస్వితం కావాలి..
-ప్రజలనే బలి పశువులు చేస్తున్నారుగా ..
-మీరొక ప్రజాస్వామ్య వాదులు..మీదొక ప్రజాస్వామ్యం..
-చీ...మీరేమి రాజకీయ నాయకులురా అయ్యా..
-సిగ్గుతో ప్రజలు తలదించుకోవాలి మిమ్మల్ని చూసి ..
-మీ ప్రజాస్వామ్యం తగలెయ్యా...
-మీరేనా నీతి వ్యాఖ్యలు చేసేది... మీ నీతి పాడుగాను..
-ఇందుకేగా ఈ వ్యవస్థ ఇలా ఏడ్చేది...
-గోడ మీద పిల్లుల భాగోతం భలే భలే..

(రామమోహన్ రెడ్డి,సంపాదకులు)

"నిగ్గ దీసి అడుగు ఈ సిగ్గులేని జనాన్నిఅగ్గితోటి కడుగు ఈ సమాజ జీవచ్ఛవాన్నిమారదు లోకం మారదు కాలందేవుడు దిగి రాని యెవ్వరు యేమై పోనిమారదు లోకం మారదు కాలంగాలి వాటు గమనానికి కాలి బాట దేనికిగొ(్రరెదాటు మందకి మీ జ్ఞానబోధ దేనికియే చరిత్ర నేర్చుకుంది పచ్చని పాఠంయే క్షణాన మార్చుకుంది జిత్తుల మార్గంరామబాణమా ర్పిందా రావణ కాష్ఠంకృష్ణ గీత ఆపిందా నిత్య కురుక్షేత్రంనిగ్గ దీసి అడుగు ఈ సిగ్గులేని జనాన్నిఅగ్గితోటి కడుగు ఈ సమాజ జీవచ్ఛవాన్నిమారదు లోకం మారదు కాలంపాత రాతి గుహలు పాల రాతి గృహాలయినాఅడవి నీతి మారిందా ఎన్ని యుగాలయినావేట అదే వేటు అదే నాటి కథే అంతానట్టడవులు నడివీధికి నడిచొస్తే వింతాబలవంతులె బ్రతకాలని సూక్తి మరవకుండాశతాబ్ధాలు చదవలేదా ఈ అరణ్యకాండనిగ్గ దీసి అడుగు ఈ సిగ్గులేని జనాన్నిఅగ్గితోటి కడుగు ఈ సమాజ జీవచ్ఛవాన్నిమారదు లోకం మారదు కాలందేవుడు దిగి రాని యెవ్వరు యేమై పోనిమారదు లోకం మారదు కాలం"అని

మిగతా 2లో


2వ పేజీలో

మరో గోడౌన్ పై అనుమానం ఉంది: నాదెండ్ల మనోహర్

వాలంటీర్ వ్యవస్థ లేకుండా చేశారు: మల్లాది విష్ణు

విజయసాయిరెడ్డికి డీఎన్ఏ టెస్ట్ నిర్వహించండి: మదన్ మోహన్

ఎల్లుండి నుంచి కుప్పంలో నారా భువనేశ్వరి పర్యటన


పేర్ని నాని కుటుంబం మొత్తం పరారీలో ఉంది: మంత్రి కొల్లు


# కేంద్ర సాయంతో ప్రతిష్టాత్మక ఎయిమ్స్‌కు పునాది

-మౌలిక వసతులతో 2019లోనే సేవలు తెచ్చాం
-రూ.10కే అందరికీ నాణ్యమైన వైద్యం
-టెక్నాలజీ సాయంతో వైద్యరంగంలో విప్లవం
-ఎయిమ్స్ కు మరో 10 ఎకరాల భూమి కేటాయిస్తాం
-ఎయిమ్స్ స్నాతకోత్సవంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు



ప్రజాభూమిప్రతినిధి,మంగళగిరి :-
మెడికల్ సైన్స్‌లో టెక్నాలజీని వినియోగించడం ద్వారా వైద్యరంగంలో అద్భుతాలు సాధించవచ్చని, టెక్నాలజీ ద్వారా రోగుల చెంతకే వైద్య సేవలు అందించడం సాధ్యమవుతుందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. మెడికల్ సైన్స్ ఇప్పుడు మెడ్‌టెక్ సైన్స్ అయ్యిందన్నారు. డీప్‌టెక్ వంటి నూతన సాంకేతిక పరిజ్ఞానంపై వైద్య విద్యార్ధులు పట్టు సాధించాలని, రోగులు తప్పనిసరి పరిస్థితుల్లో తప్ప ఆస్పత్రులు రాకుండా వైద్య చికిత్స అందించేలా వైద్యరంగాన్ని సాంకేతిక పరిజ్ఞానంతో తీర్చిదిద్దాలని చెప్పారు. మంగళవారం మంగళగిరి ఎయిమ్స్‌లో జరిగిన మొదటి స్నాతకోత్సవానికి హాజరైన ముఖ్యమంత్రి.. ఈ కార్యక్రమానికి హాజరుకావడం తనకు ఎంతో సంతోషంగా ఉందన్నారు. స్నాతకోత్సవానికి హాజరైన వైద్య విద్యార్ధులు అందరికీ ముందుగా అభినందనలు తెలిపారు.



**రాష్ట్రపతి ముర్ము అందరికీ స్ఫూర్తి :** ఒడిశాలోని ఒక మారుమూల గ్రామంలోని గిరిజన కుటుంబం నుంచి రాష్ట్రప్రతి ద్రౌపది ముర్ము వచ్చారని, రాష్ట్రపతి స్థాయి వరకు ఎదగడం అందరికీ స్ఫూర్తిదాయకమని ముఖ్యమంత్రి కొనియాడారు. ఉపాధ్యాయురాలిగా ప్రస్థానాన్ని మొదలుపెట్టిన ఆమె ప్రొఫెసర్‌గా, జూనియర్ అసిస్టెంట్‌గా, కౌన్సిలర్‌గా, చైర్‌పర్సన్‌గా, ఎమ్మెల్యేగా, రాష్ట్ర మంత్రిగా, గవర్నర్‌గా.. ఇలా పలు బాధ్యతలు నిర్వర్తించారని.. దేశానికి ప్రథమ పౌరురాలు అయ్యారని..అంతే పట్టుదలగా కష్టపడితే ఎవరైనా ఉన్నత స్థానానికి చేరుకోవచ్చని రాష్ట్రపతి నిరూపించారని ముఖ్యమంత్రి అన్నారు.

**ఎయిమ్స్‌కు సంపూర్ణ సహకారం :** మంగళగిరి ఎయిమ్స్‌కు దేశంలో మరే ఎయిమ్స్‌కు లేనట్టుగా 183 ఎకరాల భూమి ఇచ్చామని, అదికూడా అత్యుత్తమ ప్రాంతాన్ని ఎంపిక చేసి కేటాయించామని ముఖ్యమంత్రి చెప్పారు. భవిష్యత్ అవసరాల కోసం మరింత భూమిని ఇవ్వాల్సిందిగా ఇటీవల ఎయిమ్స్ అధికార వర్గాలు తనను కోరాయని, త్వరలోనే మరో 10 ఎకరాలు ఎయిమ్స్‌కు కేటాయించేందుకు సిద్ధంగా ఉన్నామని ముఖ్యమంత్రి ఈ సందర్భంగా ప్రకటించారు. 2018లో తమ ప్రభుత్వ హయాంలోనే ఎయిమ్స్‌కు శంకుస్థాపన చేశామని, 960 బెడ్లతో రూ.1618 కోట్లతో దీనిని నిర్మించారని.. 9 ఏళ్లలో గుర్తింపు తెచ్చుకోవడం ఆనందదాయకమని చెప్పారు. ఎయిమ్స్‌కు అప్రోచ్ రోడ్లు, జాతీయ రహదారితో అనుసంధానించడం, విద్యుత్ సరఫరా, నీటి సరఫరా వంటి మౌలిక సదుపాయాలు రాష్ట్ర ప్రభుత్వం కల్పించిందని, భవిష్యత్‌లో మరింతగా సహాయ సహకారాలు అందించేందకు సిద్ధంగా ఉన్నామని ముఖ్యమంత్రి అన్నారు. మంగళగిరి ఎయిమ్స్‌లో రోగులకు రూ.10కే వైద్య సేవలు అందించడాన్ని ఆయన అభినందించారు. మంగళగిరి ఎయిమ్స్ ప్రస్తుతం ర్యాకింగ్‌లో దేశంలో 8వ స్థానంలో ఉందని, త్వరలోనే మొదటి స్థానంలో ఉండాలనేది తన ఆకాంక్షని చెప్పారు.

**కేంద్రం ఎంతో అండగా ఉంది :** ఎయిమ్స్, ఐఐటీ, ఐఐఎం, గిరిజన విశ్వవిద్యాలయం, సెంట్రల్ యూనివర్సిటీ సహా పలు కేంద్ర విద్యా సంస్థలను కేంద్ర ప్రభుత్వం రాష్ట్రంలో ఏర్పాటు చేసినందుకు ప్రధాని నరేంద్ర మోదీకి ముఖ్యమంత్రి కృతజ్ఞతలు తెలిపారు.

మిగతా 2లో

## ఏపీలో ముగిసిన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పర్యటన

-మంగళగిరి ఎయిమ్స్ స్నాతకోత్సవంలో పాల్గొన్న రాష్ట్రపతి

2

-49 మంది ఎంబీబీఎస్ విద్యార్థులకు పట్టాలు ప్రదానం



## లోక్‌సభ ముందుకు జమిలి ఎన్నికల బిల్లు



-సభలో ప్రవేశపెట్టిన న్యాయశాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్
-129వ రాజ్యాంగ సవరణ బిల్లుగా ప్రతిపాదించిన కేంద్రం
-తీవ్రంగా వ్యతిరేకించిన కాంగ్రెస్, సమాజ్ వాదీ పార్టీలు

న్యూఢిల్లీ: వన్ నేషన్ వన్ ఎలక్షన్ బిల్లును కేంద్రం లోక్‌సభలో ప్రవేశ పెట్టింది. కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్ లోక్‌సభ ముందు ఈ బిల్లును ఉంచారు. 129వ రాజ్యాంగ సవరణను ప్రతిపాదిస్తూ ఆమోదించాలని చెప్పారు. వన్ నేషన్, వన్ ఎలక్షన్ బిల్లుకు మద్దతు ఇస్తున్నట్టు టీడీపీ ఫ్లోర్ లీడర్ లావు శ్రీకృష్ణ దేవరాయలు ప్రకటించారు. ఒకేసారి ఎన్నికలు జరిగితే ప్రక్రియ, పాలనలో స్పష్టత వస్తుందనే విషయం ఏపీలో చూశామన్నారు. ఇది మా అనుభవమని, దేశవ్యాప్తంగా ఇదే జరగాలని కోరుకుంటున్నామని అన్నారు.బిల్లును కాంగ్రెస్, ఎస్పీ తీవ్రంగా వ్యతిరేకించింది.

మిగతా 2లో

ప్రజాభూమి

## పేర్ని నాని కుటుంబం మొత్తం పరారీలో ఉంది: మంత్రి కొల్లు రవీంద్ర

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

పేదలకు చేరాల్సిన బియ్యం బొక్కేసి నీతి కబుర్లు చెపుతున్నాడంటూ వైసీపీనేత, మాజీ మంత్రి పేర్ని నానిపై మంత్రి కొల్లు రవీంద్ర మండిపడ్డారు. చట్ట ప్రకారం పేర్ని నానిపై చర్యలు తీసుకుంటామని చెప్పారు. 187 టన్నుల బియ్యం తినేశారని... దీని విలువ రూ. 90 లక్షలు అని చెప్పారు. పేర్ని నాని కుటుంబం మొత్తం పరారీలో ఉందని తెలిపారు. వైసీపీ అంతా దొంగల పార్టీ అనే విషయం అందరికీ అర్థమవుతోందని చెప్పారు. మరోవైపు, పేర్ని నాని గిడ్డంగిలో రేషన్ బియ్యం మాయం కావడంపై అధికారులు చర్యలు చేపట్టారు. గోడౌన్ లో ప్రస్తుతం ఉన్న బియ్యాన్ని మచిలీపట్నం మార్కెట్ యార్డ్ కు తరలిస్తున్నారు. 8 లారీల ద్వారా ఒక్కో లారీకి 500 బస్తాలను లోడ్ చేసి తరలిస్తున్నారు. మొత్తం బియ్యాన్ని తరలించిన తర్వాత గోడౌన్ ను బ్లాక్ లిస్ట్ లో పెట్టనున్నారు.

మొదటిపేజీ తరువాయి

నాడు గాయం సినిమా ద్వారా సమాజ పోకడలపై వెలుగెత్తి చాటిన సిరివెన్నెల సీతారామ శాస్త్రి చెప్పిన విదంగా నేడు కూడా అలాంటి పరిస్థితి దాపురించడం సిగ్గుచేటు. ఒకనాడు రాజకీయ నాయకులన్నా రాజకీయలన్నా ఎంతో హుందాతనం గా ఉండేవి. ఈ దేశానికి స్వాతంత్య్రం వచ్చిన తరువాత ఎన్నికలు రాజకీయ నాయకుల విధానా లు అధికార వ్యవస్థ తో విసిగి వేసారిపో రాజకీయాల కంటే చాలా భిన్నంగా ఉండేవి. ముఖ్యంగా తెలుగు రాజకీయాలు మరింత దారుణంగా ఉన్నాయి. ఈ దారుణ పరిస్థితి నవీన రాజకీయాల్లో మరింత ముదిరిపోయి మానవత్వం కూడా లేకుండా మరి నీచ స్థాయికి దిగజారి పోయాయన్నది నిత్య సత్యం గా నిలుస్తుంది రాష్ట్ర విభజన తరువాత నవ్యాంధ్రప్రదేశ్ లో నాటి నుండి నేటి వరకు జరుగుతున్న నాటకీయ రాజకీయాలు నవ్వుల పాలు చేసేలా శతాబ్దపు రాజకీయ అనుభవం కలిగి ఉమ్మడి రాష్ట్రంలో ముఖ్యమంత్రి గా ప్రతిపక్ష నేత గా ప్రజాక్షేత్రం లో ప్రజాభిమానాన్ని కూడగట్టుకున్న చంద్రబాబు నాయుడుపై ఆయన కుటుంబం పై కారుకూతలు కూస్తుంటే ఆనందంతో ఆస్వాదించిన వారు ఆరునెలల అధికారం పోయే సరికి అయ్యో తప్పులు జరిగాయి చీ తూ అంటూ తడబాటు లేకుండా కూటమి కి జైకొట్టి జగన్ పై కూతలు కూస్తున్నారు ఇది నేటి

# వీరేనా ప్రజాస్వామ్య వాదులు

యిన ప్రజలు ఒకనాటి ఆంగ్లేయల పాలనను గుర్తు చేసుకుంటారని ఆనాడే చక్రవర్తి రాజగోపాలాచారి చెప్పడం జరిగింది. ఆయన మొదటి చివరి గవర్నర్ గా 1937 లో ఉమ్మడి మద్రాస్ ముఖ్యమంత్రి గా పని చేసారు. ప్రజాస్వామ్యం లో ప్రజలకు ఉపయోగ పడే చట్టాలు చేయడా నికి ప్రజల చేత ఎన్నుకోబడి సభలలో పెద్దలుగా చెలామణి అవుతున్నారు అయితే ఇదే పెద్ద మనుషులు గోడ మీద పిల్లులు లాగా చొక్కాలు మార్చినట్లు పార్టీలు మారుతున్నది కూడా ప్రజా సేవకోసమేనా లేక పదవి లేకపోతే ప్రజల్లో పలుకుబడి తగ్గి ఏలుబడి పోతుందని భయమా అన్నది అర్థం కావడం లేదు. ఆయితే వర్తమాన కాలంలో రాజకీయాలు ఊసరవెల్లి రంగులకంటే దారుణంగా రంగులు మార్చుకుంటుంది. గతంలో కూడా ఇలాంటి బావ దరిద్రం ఉన్నా నేడు చూస్తున్న దిగజారి పోయిన ఉన్నాయి.నవ్యాంధ్రప్రదేశ్ ఆవిర్భావం తరువాత నాటి నేటి ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడి దార్శనికత ముందు చూపు అని అనేక మంది ఇతర పార్టీల నేతలు టీడీపీ లోచేరి ఉన్నత పదవులు అనుభవించారు.

ఆ తరువాత వైసీపీ ప్రభంజనం లో టీడీపీ అధికారాన్ని కోల్పోయిన వెంటనే టీడీపీ ని వీడి వైసీపీ కి క్యూ కట్టి అక్కడ అధికారాన్ని అనుభవిస్తూ కనీస రాజకీయ జ్ఞానం లేకుండా ఆ పార్టీ పై అవాకులు చవాకుల తో రెచ్చిపోయారు. ఇక జనసేన పైకూడ కుటుంబ విలువల ను దిగజార్చే విదంగా చెండాలంగా వెకిలి కూతలు కూసారు.

ఇపుడు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఆరునెలలు కాకముందే క్యూ కట్టి వైసీపీ అధినేత ఆ పార్టీ పై కాదు కూతలు కూస్తున్నారు. ఇదే నాయకులు అసెంబ్లీ సాక్షిగా అర్ధ రాజకీయ నాయకులు ఆత్మగౌరవము. మరి ఇలాంటి వ్యక్తులను పార్టీలలో చేర్చుకుని పదవులు కట్టబెట్టే పార్టీ అధ్యక్షుల పాదాలకి పాలాభిషేకం చేయాలా లేక ఉసరవెల్లి కంటే తొందరగా రంగులు మారుస్తూ కండువాలు మారుస్తున్నవారికి కనకాభిషేకం చేయాలో ఆయా పార్టీల కార్యకర్తలు పార్టీ కేడర్ ఆలోచన చేయాలి. ఇలాంటి రాజకీయ పరిస్థితి చూసి ఆహా ఇదేగా అసలైన ప్రజాస్వామ్యం వీరేనా మన ప్రజాస్వామ్య వాదులని పక్కున నవ్వుతున్నారు నాటి రాజకీయ కురువృద్ధులు. అంతిమంగా ప్రజలే అమాయకత్వం తో అల్లాడి పోవాల్సిందేనని అంటున్నారు అన్ని తెలిసిన వారు. అందుకే సిరివెన్నెల మాటలలోని మారదు ఈలోకం..మారదు ఈ కాలం అని మౌనంగా ఉండాలని అంటున్నారు మేధావి వర్గం వారు.

# లోక్‌సభ ముందుకు జమిలి ఎన్నికల బిల్లు

మొదటిపేజీ తరువాయి

ఆ పార్టీ ఎంపీలు మనీష్ తివారీ, ధర్మేంద్ర యాదవ్ మాట్లాడుతూ ఇది రాజ్యాంగ స్ఫూర్తి విరుద్ధమని విమర్శించారు. వన్ నేషన్ వన్ ఎలక్షన్ బిల్లును వ్యతిరేకిస్తున్నామని ఆప్ కూడా చెప్పేసింది. ఇది దేశంలో రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని నాశనం చేస్తుందని అభిప్రాయపడ్డారు ఆ పార్టీ ఎంపీలు. దీన్ని ఇక్కడితే ముగిస్తే దేశంలో ద్రవ్యోల్బణం గరిష్ట స్థాయికి చేరుకుటుందన్నారు. 8 రాష్ట్రాల్లో ఏకకాలంలో అసెంబ్లీ ఎన్నికలు నిర్వహించలేని వారు దేశవ్యాప్తంగా ఒకేసారి ఎన్నికలు నిర్వహించాలని మాట్లాడుతున్నారని సమాజ్‌వాది పార్టీ ఎంపీ ధర్మేంద్ర యాదవ్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

**ఒవైసీ నిరసన**

వన్ నేషన్ వన్ ఎలక్షన్‌ను ఏఐఎంఐఎం ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ వ్యతిరేకించారు. ఈ బిల్లు దేశంలోని అన్ని ప్రాంతీయ పార్టీలను నాశనం చేస్తుందన్నారు. ముఖ్యనాయకుడి అహాన్ని సంతృప్తి పరచడానికే దీన్ని ప్రవేశపెడుతున్నారని మండిపడ్డారు.ఎన్సీపీ శరద్ పవార్ వర్గం ఎంపీ సుప్రియా సూలే వన్ నేషన్, వన్ ఎలక్షన్ బిల్లును వ్యతిరేకించారు. ఇది సమాఖ్య వ్యవస్థపైనే దాడి అని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ఎన్నికలను ఒకటి చేయడం సరికాదన్నారు.రాజస్థాన్‌కు చెందిన సీపీఎం ఎంపీ అమరారామ్ వన్ నేషన్ వన్ ఎలక్షన్ బిల్లును వ్యతిరేకించారు.

**బిల్లుకు జేడీయూ మద్దతు**

వన్ నేషన్ వన్ ఎలక్షన్ బిల్లుపై జేడీయూ ఎంపీ సంజయ్ కుమార్ ఝా మాట్లాడుతూ.. లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికలను కలిపి నిర్వహించాలని.. పంచాయతీ ఎన్నికలు వేర్వేరుగా జరగాలని మేము ఇంతకుముందు చెప్పాం. ఈ దేశంలో ఎన్నికలు ప్రారంభమైనప్పుడు ఒకే దేశం ఒకే ఎన్నిక ఉండేది. 1967లో కాంగ్రెస్ రాష్ట్రపతి పాలన విధించినప్పటి నుంచి పరిస్థితి మారిపోయింది."

**కాంగ్రెస్, బీజేపీపై శిరోమణి అకాలీదళ్ ఆగ్రహం**

వన్ నేషన్ వన్ ఎలక్షన్ బిల్లుపై శిరోమణి అకాలీదళ్ ఎంపీ హర్‌సిమ్రత్ కౌర్ బాదల్ మాట్లాడుతూ.. "చర్చించాల్సిన అంశాలు చర్చకు రాకుండా పక్కదారి పట్టించేందుకే వన్ నేషన్ వన్ ఎలక్షన్ బిల్లు తెచ్చారు. సభను సక్రమంగా నడపాలని ప్రభుత్వం కానీ కాంగ్రెస్ కానీ కోరుకోవడం లేదు. ఎవరికి కావాల్సిన ఫీడ్ వాళ్లకు దొరుకుతుంది. వన్ నేషన్ వన్ ఎలక్షన్ నుంచి ఎవరికి ఉద్యోగాలు వస్తాయి?" అని ప్రశ్నించారు.

## కేంద్ర సాయంతో ప్రతిష్టాత్మక ఎయిమ్స్‌కు పునాది

మొదటిపేజీ తరువాయి

అమరావతి నగరాన్ని వచ్చే మూడేళ్లలో దాదాపు రూ. 50 వేల కోట్లు ఖర్చు చేసి అత్యద్భుతంగా నిర్మిస్తామని చెప్పారు. ఎయిమ్స్ స్నాతకోత్సవ కార్యక్రమానికి హాజరవ డానికి ముందు ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్రానికి వచ్చిన రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు ఉప ముఖ్యమంత్రి కె. పవన్ కల్యాణ్‌తో కలిసి గన్నవరం విమానాశ్రయంలో స్వాగతం పలికారు.

# ఏపీలో ముగిసిన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పర్యటన

ప్రజాభూమిప్రతినిధి,మంగళగిరి :-



రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఏపీ పర్యటన ముగిసింది. ఈ ఉదయం ఢిల్లీ నుంచి విజయవాడ వచ్చిన రాష్ట్రపతి... మంగళగిరిలో ఎయిమ్స్ మొదటి స్నాతకోత్సవానికి హాజరయ్యారు. 49 మంది ఎంబీబీఎస్ విద్యార్థులకు పట్టాలు ప్రదానం చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, యువ వైద్యులు గ్రామీణ ప్రాంతాల్లో వైద్య సేవలు అందించేందుకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. జాతి సమ్మిళిత ఆరోగ్య సంరక్షణలో యువ వైద్యులు కీలక పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. ఎయిమ్స్ స్నాతకోత్సవం ముగిసిన అనంతరం రాష్ట్రపతి ముర్ము గన్నవరం ఎయిర్ పోర్టుకు చేరుకున్నారు. ఆమె ప్రత్యేక విమానంలో హైదరాబాద్ బయల్దేరారు. రాష్ట్రపతికి విమానాశ్రయంలో ఏపీ గవర్నర్ అబ్దుల్ నజీర్, ఉన్నతాధికారులు వీడ్కోలు పలికారు. ఎయిమ్స్ స్నాతకోత్సవంలో ఏపీ సీఎం చంద్రబాబు, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ కూడా పాల్గొన్నారు.

## మరో గోడౌన్ పై అనుమానం ఉంది: నాదెండ్ల మనోహర్

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-



పేదలకు అందాల్సిన రేషన్ బియ్యం గోడౌన్ నుంచి మాయం అయిన అంశంలో వైసీపీ నేత, మాజీ మంత్రి పేర్ని నాని కుటుంబంపై కేసు నమోదైన సంగతి తెలిసిందే. పేర్ని నాని గోడౌన్ లో తనిఖీలు నిర్వహించిన అధికారులు అందులో ఉన్న బియ్యాన్ని మచిలీపట్నంలోని మార్కెట్ యార్డుకు తరలించారు. ఈ నేపథ్యంలో మంత్రి నాదెండ్ల మనోహన్ మట్లాడుతూ సంచలన వ్యాఖ్యలు చేశారు. మరో గోడౌన్ పై కూడా అనుమానం ఉందని... తనిఖీ చేస్తామని తెలిపారు. ప్రజలకు చెందిన బియ్యాన్ని దారి మళ్లిస్తున్నారని మండిపడ్డారు. క్షేత్ర స్థాయిలో వాస్తవాలను తెలుసుకుని దర్యాప్తు చేపట్టామని తెలిపారు. తప్పు చేసిన వాళ్లు చట్టం చేతుల్లోంచి తప్పించుకోలేరని చెప్పారు. తమ ప్రభుత్వంలో కక్ష సాధింపు చర్యలు ఉండవని అన్నారు.

## వాలంటీర్ వ్యవస్థ లేకుండా చేశారు: మల్లాది విష్ణు

ప్రజాభూమి ప్రతినిధి, అమరావతి:-



వైసీపీ హయాంలో పెన్షన్ల పంపిణీ ఎంతో పారదర్శకంగా జ రిగింద ని. . . వాలంటీర్లు ప్రతి ఇంటికి వెళ్లి పెన్షన్లను అందించారని మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణు అన్నారు. వికలాంగులు, వృద్ధులు, వ్యాధిగ్రస్తులకు జగన్ ప్రభుత్వం అండగా నిలబడిందని చెప్పారు. వాలంటీర్ వ్యవస్థను చంద్రబాబు మనుగడలో లేకుండా చేశారని... ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేసి వాలంటీర్లను పక్కకు తప్పించారని మల్లాది విష్ణు విమర్శించారు.

చంద్రబాబు 3 లక్షల మంది పెన్షన్లను తొలగించారని మండిపడ్డారు. 2 లక్షల మంది కొత్తగా పెన్షన్లకు దరఖాస్తు చేసుకున్నారని... వారికి ఇవ్వకపోగా 3 లక్షల మంది పెన్షన్లను తీసేశారని విమర్శించారు. పెన్షన్లను తొలగించడాన్ని తాము వ్యతిరేకిస్తున్నామని అన్నారు. జగన్ హయాంలో 66 లక్షల మందికి పైగా పెన్షన్లను ఇచ్చారని చెప్పారు.

## ఎల్లుండి నుంచి కుప్పంలో నారా భువనేశ్వరి పర్యటన

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-



సీఎం చంద్రబాబునాయుడు అర్ధాంగి నారా భువనేశ్వరి ఎల్లుండి (డిసెంబరు 19) నుంచి కుప్పం నియోజకవర్గంలో పర్యటించనున్నారు. భువనేశ్వరి 4 రోజుల పాటు 4 మండలాల్లో పర్యటించనున్నారు. మహిళలతో ముఖాముఖి కార్యక్రమం నిర్వహించనున్నారు. ముఖ్యంగా, డీఎస్సీ అభ్యర్థులతో ప్రత్యేకంగా సమావేశం కానున్నారు. చిరు వ్యాపారులకు ఉపయోగపడే తోపుడు బళ్లు, దివ్యాంగులకు ట్రై సైకిల్స్ పంపిణీ చేయనున్నారు. భువనేశ్వరి పర్యటన నేపథ్యంలో టీడీపీ శ్రేణులు భారీగా ఏర్పాట్లు చేస్తున్నాయి.

## నేడు టీడీపీలో చేరనున్న ఆళ్ల నాని

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

వైసీపీకి రాజీనామా చేసిన మాజీ డిప్యూటీ సీఎం ఆళ్ల నాని నేడు టీడీపీలో చేరుతున్నారు. ఉదయం 11 గంటలకు టీడీపీలో చేరుతున్నట్టు ఎమ్మెల్యే బడేటి చంటి వెల్లడించారు. ఆళ్ల నాని టీడీపీలోకి రావడం పార్టీ శ్రేణులకు ఇష్టం లేదని... ఈ విషయాన్ని హైకమాండ్ దృష్టికి కూడా తీసుకెళ్లానని చెప్పారు. కానీ, హైకమాండ్ కీలక నిర్ణయం తీసుకుందని, అధిష్ఠానం నిర్ణయాన్ని గౌరవిస్తున్నామని తెలిపారు. వైసీపీ కుటుంబానికి సన్నిహితులు, జగన్ హయాంలో మంత్రులు, ఎమ్మెల్యేలుగా ఉన్న నేతలు ఇప్పుడు టీడీపీ వైపు చూస్తున్నారని బడేటి చంటి అన్నారు. రెండు నెలల క్రితం వైసీపీకి, పార్టీ పదవులకు ఆళ్ల నాని రాజీనామా చేశారు. పార్టీ పరంగా టీడీపీ ఎలాంటి హామీ ఇవ్వలేదని... ఆళ్ల నాని స్వచ్ఛందంగానే టీడీపీలో చేరుతున్నారని సమాచారం.

# విజయసాయిరెడ్డికి డీఎన్‌ఏ టెస్ట్ నిర్వహించండి

**-నా బిడ్డకు తండ్రి ఎవరో తేల్చండి**

**-లోకేశ్ ను కలిసిన శాంతి భర్త మదన్ మోహన్**

**-తన భార్యను లోబరుచుకుని విజయసాయి భూములు కొల్లగొట్టారన్న మోహన్**




ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

వైసీపీ రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డి తన భార్యను లోబరుచుకుని విశాఖపట్నంలో రూ. 1,500 కోట్ల విలువైన భూములు కొల్లగొట్టారని, ఆయన అక్రమాలు, అసాంఘిక కార్యకలాపాలపై పోరాడుతున్నందుకు తనను ఇటీవల హైదరాబాద్ నుంచి కోల్ కతాకు బదిలీ చేయించారని సస్పెన్షన్ కు గురైన దేవాదాయశాఖ అసిస్టెంట్ కమిషనర్ కళింగిరి శాంతి భర్త మదన్ మోహన్ ఆవేదన వ్యక్తంచేశారు. ఉండవల్లి నివాసంలో ప్రజాదర్బార్ కు విచ్చేసిన మదన్ మోహన్... మంత్రి లోకేశ్ ను కలిసి తన గోడును వెళ్లబోసుకున్నారు. విజయసాయి రెడ్డి, అడ్వొకేట్ సుభాష్ కలసి తన భార్య శాంతిని లోబరుచుకుని విశాఖలో ఆర్కే బీచ్ నుంచి భీమిలి వరకు పెద్ద ఎత్తున భూములు కొల్లగొట్టారని చెప్పారు.

2022-23 మధ్య కాలంలో తనను ఏమార్చి అమెరికా పంపిన విజయసాయి... నా భార్య శాంతితో రహస్యంగా సహజీవనం చేసి మగబిడ్డను కన్నారని తెలిపారు. తనకు న్యాయం చేయాల్సిందిగా రాష్ట్రపతి, ప్రధాని కార్యాలయాలతో పాటు రాష్ట్ర హోంమంత్రి, డీజీపీలను కలిసి విన్నవించానని తెలిపారు. ఇప్పటివరకు తనకు న్యాయం జరగలేదని ఆవేదన వ్యక్తం చేశారు. విజయసాయిరెడ్డికి డీఎన్‌ఏ పరీక్షలు నిర్వహించి శాంతికి కలిగిన బిడ్డకు తండ్రి ఎవరో తేల్చాలని లోకేశ్ ను కోరారు. గత ప్రభుత్వ హయాంలో శాంతి అసిస్టెంట్ కమిషనర్ గా పనిచేసిన కాలంలో రూ. 20 కోట్లకు పైగా అక్రమాస్తులు సంపాదించిందని చెప్పారు.

కుంచనపల్లిలో రూ. 4 కోట్ల విలువైన విల్లా, జగన్ ఇంటి సమీపంలో రూ. 3 కోట్ల విలువైన ఇల్లు, విశాఖ సాగర్ నగర్ లో ట్రిపుల్ బెడ్ రూమ్ ఫ్లాట్ తోపాటు ఆమెకు విలాసవంతమైన కార్లు ఉన్నాయని తెలిపారు. విశాఖలో విజయసాయి, సుభాష్, తన భార్య శాంతి కలిసి కొట్టేసిన రూ. 1500 కోట్ల భూములపై విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని లోకేశ్ ను కోరారు.

విజయసాయి కుట్రతో కోల్ కతా బదిలీ అయిన తనను తిరిగి హైదరాబాద్ కు ట్రాన్స్ ఫర్ చేయించాలని విన్నవించారు. మదన్ విన్నపం పట్ల లోకేశ్ సానుకూలంగా స్పందించారు. ఉన్నతాధికారులతో మాట్లాడి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు.

# సమాజంలో ప్రతిదీ తప్పుగా జరుగుతోందనే అభిప్రాయం పెరుగుతోంది: మోహన్ భాగవత్

**-ప్రతి ఒక్కరూ తమ ఇగోను పక్కన పెట్టాలని లేదంటే అగాధంలో పడిపోతారని హెచ్చరిక**

**-శాశ్వతమైన ఆనందాన్ని గుర్తిస్తేనే నిస్వార్థమైన సేవ చేయగలుగుతామని వ్యాఖ్య**

**-సమాజంలో ఒక ప్రతికూల అంశం జరిగితే 40 రెట్లు మంచి జరుగుతోందన్న ఆరెస్సెస్ చీఫ్**



న్యూఢిల్లీ: స మాజ ంలో ప్రతిదీ తప్పుగా జరుగుతోందనే అభిప్రాయం పెరుగుతోందని రాష్ట్రీయ స్వయం సేవక సంఘ్ (ఆరెస్సెస్) సర్ సంఘ్‌చాలక్ మోహన్ భాగవత్ ఆందోళన వ్యక్తం చేశారు. ప్రతి ఒక్కరూ తమ ఇగోను పక్కన పెట్టాలని లేకపోతే అగాధంలో పడిపోతారన్నారు. మహారాష్ట్రలో జరిగిన ఓ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ... శాశ్వతమైన ఆనందాన్ని గుర్తించినప్పుడే నిస్వార్థమైన సేవ చేయగలుగుతారన్నారు. అది ఇతరులకు సహాయపడే ధోరణిని కూడా పెంచుతుందన్నారు.సమాజంలో ఒక ప్రతికూల అంశం జరిగితే దానికి 40 రెట్లు మంచి కార్యక్రమాలు జరుగుతున్నాయన్నారు. కాబట్టి సానుకూల అంశాల గురించి అవగాహన కల్పించడం అవసరమన్నారు. సేవ అనేది సమాజంలో శాశ్వతమైన నమ్మకాన్ని పెంచుతుందన్నారు. అన్ని వర్గాల సాధికారతే దేశం అభివృద్ధిని నిర్ధారిస్తుందన్నారు. దేశ పురోగతికి దోహదపడేలా యువతను తీర్చిదిద్దాల్సిన అవసరం ఉందన్నారు.

రామకృష్ణ పరమహంస ప్రకారం మనలో రెండు 'నేను'లు ఉంటాయని, ఒకటి ముడి పదార్థమైతే రెండోది పరిపక్వత చెందినది అన్నారు. ముడిపదార్థంగానే ఉంటామంటే అగాధంలో పడిపోతామని హెచ్చరించారు. పరిపక్వతతో ఉండాలని సూచించారు.

అక్టోబర్,



ప్రజాభూమి



# ప్రజల కోసం అయోధ్య నగర్ లో ఆధునిక మరుగుదొడ్లను నిర్మించండి

## విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర



ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:

ప్రజల కోసం అయోధ్య నగర్ లో ఆధునిక మరుగుదొడ్లు నిర్మించాలని అధికారులను విజయవాడ నగరపాలక సంస్థ ధ్యానచంద్ర ఆదేశించారు. మంగళవారం ఉదయం తన పర్యటనలో భాగంగా దుర్గాపురం, ముత్యాలంపాడు, అయోధ్య నగర్ కర్మల భవనాలు పర్యటించి క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ కర్మల భవనాలో ఎటువంటి మరమ్మతులు ఉన్న వెంటనే చేయించి ప్రజలకు అందుబాటులో తీసుకురావాలని అధికారులను ఆదేశించారు, ఏజెన్సీ వారి నిర్వహణలో ఉన్న కర్మల భవనాల నిర్వహణ ఎలా ఉందని పరిశీలించారు. అయోధ్య నగర్ లో ఉన్న సామాజిక భవనాన్ని పరిశీలించి ఉన్న మరమ్మతులను త్వరగా చేయాలని ఆదేశించారు. అయోధ్య నగర్, రాఘవేంద్ర థియేటర్ యోగ హాల్ వద్ద ప్రజల కొరకు ఆధునిక వసతులతో మరుగుదొడ్లను నిర్మించాలని ఆదేశించారు. దాని పక్కన గల ఖాళీ స్థలం గమనించి ప్రజలకు ఉపయోగపడేలా ఒక ప్రణాళికతో రావాలని ఇంజనీరింగ్ సిబ్బందిని ఆదేశించారు. ఈ పర్యటనలో ఎస్టేట్ ఆఫీసర్ టి శ్రీనివాస్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్స్ సింధూర, ఈశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.

# కొత్త స్వీపింగ్ మిషన్స్ ని త్వరగా అందుబాటులోకి తీసుకురండి

## విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర



ప్రజాభూమి ప్రతినిధి, విజయవాడ:

నగర పారిశుధ్యం మెరుగుపరిచేందుకు కొత్త స్వీపింగ్ మిషన్స్ ని త్వరగా అందుబాటులోకి తీసుకురావాలని

విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర అధికారులను ఆదేశించారు. మంగళవారం ఉదయం తన పర్యటనలో భాగంగా గవర్నర్ పేట లో ని వెహికల్ డిపో ని సందర్శించి క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలో పారిశుద్ధ్య నిర్వహణ మెరుగుపరిచేందుకు స్వచ్చంద్ర కార్పొరేషన్ నుండి వచ్చిన 8 కొత్త స్వీపింగ్ వాహనాలను స్వీపింగ్ కు అనుగుణంగా బ్రష్ లు అమర్చి త్వరితగతిన ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు.స్వయంభు వారి సమన్వయంతో త్వరగా క్లాప్ ఆటోలను అందుబాటులోకి తీసుకొని వచ్చి పూర్తిస్థాయిలో ఇంటింటి చెత్త సేకరణ జరగాలని అధికారులను ఆదేశించారు. తరచుగా శాఖధిపతులు వెహికల్ డిపోని సందర్శించి అక్కడ మరమతుల్లో ఉన్న వాహనాలను త్వరితగతిన అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో ఇన్చార్జ్ చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ సురేష్ బాబు , సుపరిండెంటింగ్ ఇంజనీర్ (ప్రాజెక్ట్స్ ) సత్య కుమారి, ఇన్చార్జ్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వెహికల్ డిపో ఏసు పాదం, తదితరులు పాల్గొన్నారు.

# సింగిల్ యూస్ ప్లాస్టిక్ వాడిన ట్రేడ్ లైసెన్స్ లేకుండా వ్యాపారం చేస్తే కఠినమైన చర్యలు




ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:

విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర ఆదేశాల మేరకు సింగిల్ యూస్డ్ ప్లాస్టిక్ బ్యాన్ లో భాగంగా 45వ డివిజన్లో సానిటరీ సూపర్వైజర్, ఇన్స్పెక్టర్ మరియు సెక్రెటరీలతో మంగళవారం ఉదయం పలు షాపులను తనిఖీ చేసి కబేళా సెంటర్లో గల రాజస్థాన్ బిర్యాని పాయింట్ వారికి 120 మైక్రాల కన్నా మందము తక్కువ గల క్యారీ బ్యాగులు వాడుతున్నందుకు సుమారు ఒక కేజీ కవర్లు సీజ్ చేసి 500 రూపాయలు విధించారు.45వ శానిటరీ డివిజన్లోని ఏ విధమైన ట్రేడ్ లైసెన్సులు పొందకుండా వ్యాపారం నిర్వహించుచున్న వారికి నోటీసులు జారీ చేసినప్పటికీ వారు లైసెన్సులు పొందకుండా వ్యాపారం చేస్తున్నందున, సంబంధిత శానిటరీ సూపర్వైజర్ కే శివరామ ప్రసాద్, శానిటరీ ఇన్స్పెక్టర్ ఏ వెంకటేశ్వరావు, సెక్రటరీలు ఉషారాణి సౌజన్య , మేస్త్రి రామిరెడ్డి తో కలిసి చట్టంలోని నిబంధనల ప్రకారము శ్రీ వెంకటేశ్వర మెకానికల్ వర్క్స్ కబేళా సెంటర్, నాగు ఆటో ఎలక్ట్రికల్ వర్క్ రామరాజ్యనగర్, శ్యామ్ దత్త మొబైల్ రిపేర్ షాప్ వారికి షాపులకు సీలు వేశారు.

# ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు సంయుక్త పరిశీలన

ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:

విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర ఆదేశాల మేరకు ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు సంయుక్త పరిశీలనలో భాగంగా మంగళవారం ఉదయం అడిషనల్ కమిషనర్ (ప్రాజెక్ట్స్) డాక్టర్ డి చంద్రశేఖర్ సకాధిపతులతో కలిసి 23వ డివిజన్ గవర్నర్పేట పర్యటించి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ పర్యటనలో గవర్నర్పేటలోని కలవర్ట్, మ్యాన్ హోల్, ఆక్రమణలను శాఖధిపతులు గమనించారు, సంబంధిత అధికారులు తక్షణమే చర్యలు తీసుకోని, ఆ సమస్యలను పరిష్కరించాలని ఒకరితో ఒకరు సమన్వయం చేసుకొని ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూసుకోవాలని శాఖధిపతులు సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ పర్యటనలో చీఫ్ ఇంజనీర్ ఆర్ శ్రీనాథ్, చీఫ్ సిటీ ప్లానర్ జి వి జి ఎస్ వి ప్రసాద్, ఇంచార్జ్ చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ సురేష్ బాబు, ఇతర అధికారులు పాల్గొన్నారు.



# ఉద్యోగాల పేరుతో కుచ్చుటోపి పెట్టిన వైసీపీ మాజీ నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్

**దోపిడీ దారులపై చర్యలు తీసుకొని న్యాయం చేయాలంటూ బాధితులు వినతి**

**బద్వేల్ వైసీపీ మున్సిపల్ వైస్ చైర్మన్ తన భూమిలో అక్రమ నిర్మాణాలు చేపడుతున్నాడంటూ బాధితుడు మొర**

**టీడీపీ నేతపై హత్యాయత్నం.. కోర్టులో వైసీపీ నేతలకు అనుకూలంగా పీపీ రాజకీయం**

ప్రజాభూమి ప్రతినిది,మంగళగిరి:

వైసీపీ నేతల దోపిడీలు రోజుకొకటి బయటకు వస్తున్నాయి. నేడు టీడీపీ కేంద్ర కార్యాలయంలో జరిగిన ప్రజావినతుల స్వీకరణ కార్యక్రమంలో కోనసీమ జిల్లా అప్పనపల్లి దేవస్థానంలోని కేశఖండన శాలలో పనిచేయు నాయి బ్రాహ్మణులు నేతలకు మొరపెట్టుకుంటూ.. గత ప్రభుత్వం తెచ్చిన 110 జీవోను అడ్డుపెట్టుకొని నాడు నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ గా ఉన్న సిద్ధవటం యానాదయ్య, ఆంధ్ర ప్రదేశ్ దేవాలయాలకు జేఏసీ నాయకులమని చెప్పుకుంటున్న గుంటుపల్లి రామదాసు, ర్యాలీ వెంకటరమణ, గౌరీ లక్ష్మీ నారాయణలు తమకు ఉద్యోగాలు ఇప్పిస్తామని ఒక్కోకరి వద్ద లక్ష చొప్పున వసూలు చేశారని.. ఇలా రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు రూ. 10 కోట్లు దండుకున్నారని.. ఈ దోపిడీపై విచారణ జరిపి వారిని కఠినంగా శిక్షించాలని పలువురు నాయి బ్రాహ్మణులు నేతలకు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్య వారి సమస్యపై కోనసీమ జిల్లా ఎస్పీతో ఫోన్లో మాట్లాడి సమస్యను తెలియజేసి విచారించాలని.. అర్జీదారులు



తెచ్చిన వినతికి తాను ఎండార్స్ చేసిన అటాచ్ కాపీని యాడ్ చేసి చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ప్రభుత్వ సలహాదారు షరీఫ్, ఎమ్మెల్సీ అశోక్ బాబు, చైర్మన్ దీపక్ రెడ్డిలు పాల్గొని ప్రజల నుండి అర్జీలు స్వీకరించి వారి సమ్యలు పరిష్కారానికి కృషి చేశారు. పల్నాడు జిల్లా మాచర్ల మండలం కంభం పాడు గ్రామానికి చెందిన దండు నరసింహారావు విజ్ఞప్తి చేస్తూ.. తాము టీడీపీకి అనుకూలంగా ఉండటంతో తన తండ్రిపై వైసీపీ నేతలు హత్యయత్నం చేయగా.. కేసు కోర్టుకు వెళితే అక్కడ పీపీ వైసీపీ నేతలకు అనుకూలంగా వ్యవహరిస్తున్నాడని.. అతని వల్ల తమకు న్యాయం జరగదని. కావున తమకు కొత్త పీపీ ని ఏర్పాటు చేసి న్యాయం జరిగేలా చూడాలని విజ్ఞప్తి చేశారు. విజయవాడ పరిధిలోని గంగానమ్మ రామాలయ దేవస్థానంకు చెందిన కమిటీ సభ్యులు విజ్ఞప్తి చేస్తూ.. బత్తుల గురుమూర్తి అనే వ్యక్తి దేవాలయంకు కార్యదర్శిగా ఉండి ఆలయ సొమ్ములు దాదాపు రూ. 10 లక్షలు కాజేశాడని.. అతని అవినీతి దందాపై విచారణ జరిపించి సొమ్ములు ఇప్పించేలా చర్యలు తీసుకోవాలని వారు గ్రీవెన్స్ లో నేతలకు విన్నవించారు.

రాష్ట్ర ప్రభుత్వం తమ విన్నపాన్ని మన్నించి బేడ,బుడగ జంగం కులాన్ని షెడ్యూల్డ్ కులాల జాబితాలో చేర్చి రాజ్యాంగ బద్ధమైన హక్కులు, రిజర్వేషన్ తమకు కల్పించాలని బేడ, బుడగ సంక్షేమ సంఘం సభ్యులు గ్రీవెన్స్ లో నేతలను కోరారు.

తమ ఇంటివద్ద ప్రమాదకరంగా ఉన్న ట్రాన్స్ ఫార్మర్ ను తొలగించమంటే ఏకంగా లక్షా యాబై వేల రూపాయాలు డిమాండ్ చేస్తున్నారని.. తమ ఆర్థిక పరిస్థితి సరిలేదని.. తాము డబ్బులు చెల్లించలేమని.. దయచేసి తమ ఇంటి వద్ద ప్రమాదకరంగా ఉన్న టాన్స్ ఫార్మర్ ను తొలగించాలని విజయనగరం జిల్లా కొత్తవలస మండలం దేవాడ గ్రామానికి చెందిన కొల్లా అప్పల సీతారామయ్య విజ్ఞప్తి చేశాడు.

సత్యసాయి జిల్లా ధర్మవరానికి చెందిన కాశెట్టి ఓబులమ్మ విజ్ఞప్తి చేస్తూ.. తమ పేరు మీద ఉన్న భూములను కత్తులు పెట్టి బెదిరించి ఈశ్వరయ్య, నాగేశ్వర్, నాగేశంలు కబ్జా చేశారని.. దీనీపై విచారించి తమ భూములను తమకు వచ్చేలా చూడాలని ఆమె గ్రీవెన్స్ లో విజ్ఞప్తి చేసింది.

# బియ్యం కుంభకోణంలో నీతులు చెప్పే పేర్ని నాని అడ్డంగా బుక్కయ్యాడు

**- రూ.90 లక్షల విలువైన బియ్యం మాయం చేసి పారిపోయాడు**

**- నిన్న వచ్చి బియ్యం అవినీతి నిజమే... డబ్బులు చెల్లిస్తామని ప్రగల్భాలు పలుకుతున్నాడు**

**- నీతులు చెప్పే పేర్ని నాని... ఈ బియ్యం స్కామ్ పై మాట్లాడాలి...?**

**-రాష్ట్ర గనులు భూగర్భ వనరులు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర**

ప్రజాభూమి ప్రతినిధి,మంగళగిరి:

అధికారం ఉందికదా అని చెప్పి ఇష్టం వచ్చినట్టు వ్యవహరించి, ప్రజలను దోచుకుతిని నీతి కబుర్లు చెప్పే మాజీ మంత్రి పేర్ని నాని అవినీతిలో అడ్డంగా బుక్కయ్యాడని రాష్ట్ర గనులు భూగర్భ వనరులు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర ధ్వజమెత్తారు. బియ్యం కుంభకోణంలో అడ్డంగా బుక్కై పరారీలో ఉన్న మాజీ మంత్రి పేర్ని నాని కుటుంబం అంశంపై మంగళవారం రాష్ట్ర గనులు భూగర్భ వనరులు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కూటమి ప్రభుత్వం అరాచకాన్ని వీక్షించదని... గతంలో చేసిన అన్ని స్కాములను బయటికి తీస్తామన్నారు. గత ప్రభుత్వ హయాంలో మీరు చేసిన మీ తప్పిదాలే మిమ్మల్ని నడిరోడ్డుపై బట్టలు ఊడదీసి కూర్చొబెట్టాయని ధ్వజమెత్తారు. ప్రతి దానికి వచ్చి నీతి కబురులు చెప్పేందుకు ముందుండే అయ్యా పేర్ని నాని... ఇవాళ పేదలకు చెందాల్సిన బియ్యాన్ని నువ్వు బొక్కింది వాస్తవమా కాదా? దాదాపు 3,708 బస్తాలు, 187 టన్నులు, దాదాపు రూ.90 లక్షల విలువైన బియ్యాన్ని



లారీలకు లారీలు మీ సొంత గోడౌన్ నుంచి పోర్టు ద్వారా రేషన్ బియ్యం స్కామ్ చేశారు. ఇది కొంత భాగమే అని మేము అకుంటున్నాం. ఇంకా చాలా బయటికి వస్తాయి. ఈ రోజు నీతి కబుర్లు చెప్పే పేర్ని నాని కుటుంబం అంతా బందర్ నుంచి పారిపోయారు. అడ్రస్ లేకుండా పారిపోయి నిన్న వచ్చి లెటర్ ఇస్తాడు. బియ్యం మాయం చేసింది నిజమే... కావాలంటే డబ్బులు ఇస్తామని అంటున్నాడు. దొంగ తనం చేసి దొంగ వెళ్లి డబ్బులు కడితే దొర అవుతాడా...? పేర్ని నాని గారు. మీకు కూడా మీ సొంత గోడౌన్ నుంచి పేదలకు చెందాల్సిన బియ్యం కొట్టేసి డబ్బులు కడతా అంటే చట్టం ఊరుకోదు. మీ అవినీతి దాహానికి మీ ఆడవాళ్లను కూడా రోడ్డుపైకి తీసుకొచ్చారు కదయ్యా సిగ్గు లేదు.

మీకు రాజకీయం చేయడమే వ్యాపారం. మీ గోడౌన్లను ఎక్కడి నుంచి తెచ్చి కట్టావ్. పేదలను బెదిరించి... వారి భూములు కబ్జా చేశావ్. పేదల స్థలాల నుంచి లక్షల ట్రక్కుల మట్టి ఎత్తుకొచ్చి కొన్ని లక్షలు ఖర్చు చేసి అవినీతి గోడౌన్ ను కట్టావ్. అవినీతిగా బియ్యం అమ్ముకొని పేదలను మోసం చేశావ్. అన్నింటికి ముందుకొచ్చి సమాధానం చెబుతావ్ కదా.. ఈ బియ్యం నొక్కేసిన అంశంపై ఎందుకు బయటికి వచ్చి సమాధానం చెప్పడం లేదు సార్. మీరు చేసిన రేషన్ బియ్యం స్కామ్ పై మొత్తం చట్టపరంగా ఎలా చర్యలు తీసుకోవాలో విచరణ జగుతుంది. గతంలో 40 వేల టన్నులు సీడబ్ల్యూసీ గోడౌన్ ఉంటే... అందులో ఒక్క బియ్యపు గింజ కూడా పెట్టనివ్వలేదు. దాదాపు ఈ ఐదేళ్లలో 300 మంది కూలీల పొట్ట కొట్టావ్. ఈరోజు ఆ చిలకలపూడి గోడౌన్ కు చెందిన పేద కార్మికులు మీ అవినీతి బట్టబయలు కావడంతో స్వీట్లు పంచుతున్నారు. ఐదేళ్లు వాళ్ల పొట్ట కొట్టావ్. అలాగే కరగ్రహారం గోడౌన్ లో కూలీలకు పనులు లేకుండా చేశావ్. మొత్తం మీ గోడౌన్ లోనే పెట్టుకొని వ్యవహారం నడిపించావు. అవినీతి కార్యకలాపాలకు నిలయంగా మీ గోడౌన్ ను పెట్టుకున్నావ్. ఈ రోజు నీ అవినీతి బయటపడింది. ఈ రోజు మీ కుటుంబం మొత్తం ఊరు వదిలి పారిపోయారు. నిన్న వచ్చి దొంగను మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు వెళ్లి పరామర్శిస్తున్నారు. వైసీపీ పార్టీ ఒక దొంగల పార్టీ... వాళ్ల నాయకుడు జగన్మోహన్ రెడ్డి ఒక పెద్ద దొంగ. వాళ్లు చేసిన అవినీతి అక్రమాలు ఒక్కొక్కటిగా బయటికి వస్తున్నాయి. దాదాపు 5 లక్షల టన్నుల రేషన్ బియ్యం మాయం అయిందని కేంద్ర ప్రభుత్వమే చెబుతుంది. ఈ రోజు వచ్చి బుకాయించే కార్యక్రమాలు చేస్తే ఎవరు ఊరుకోరు. మీ మొత్తం స్కామ్ లు బయటికి వస్తున్నాయి. మీరు బస్సుల్లో చేసిన స్కామ్ లు, సివిల్ సప్లేయిస్ లో చేసిన స్కామ్ లు అన్ని బయటికి వస్తాయి. అప్పటి పౌర సరఫరాల శాఖ మంత్రి కొడాలి నాని ఫైళ్లు కూడా పేర్ని నానే చూసేవాడు. అందులో కూడా దోపిడి చేశాడు. తనకు అనుకూలంగా ఉన్న జిల్లా అధికారిని నియమించుకొని స్కామ్ లు చేశారు. అన్ని బయటికి తీస్తాం.

# కాలుష్య రహిత నగరానికి మరో అడుగు: కాలుష్యం నియంత్రించే దిశగా వర్క్ షాప్

ప్రజాభూమి ప్రతినిధి, విజయవాడ:

విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర ఆదేశాలకు మేరకు ప్రధాన కార్యాలయంలో గల నూతన భవనంలోని మీటింగ్ హాల్లో మంగళవారం ఉదయం నేషనల్ క్లీన్ ఎయిర్ పాలసీలో భాగంగా కాలుష్య నియంత్రణ కొరకు విజయవాడ నగరపాలక సంస్థ వారి ఆధ్వర్యంలో ఆర్త గ్లోబల్,ది ఎనర్జీ రిసోర్సెస్ ఇన్స్టిట్యూట్ (టెరి) వారు ట్రాఫిక్, రవాణా, పొల్యూషన్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా అడిషనల్ కమిషనర్ (ప్రాజెక్ట్స్) డాక్టర్ డి చంద్రశేఖర్ మాట్లాడుతూ కాలుష్య నియంత్రణకు విజయవాడ నగరపాలక సంస్థ తీసుకుంటున్న చర్యల్లో భాగంగా రమేష్ హాస్పిటల్ నుండి జమ్మిచెట్టు సెంటర్ వరకు క్లీన్ ఎయిర్ క్వాలిటీని అధ్యయనం చేశారని, ఆర్త, టెరి, కాలుష్యాన్ని నియంత్రించేందుకు పరిశోధన ద్వారా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.నేషనల్ క్లీన్ ఎయిర్ పాలసీ లో భాగంగా నిర్వహించిన వర్క్ షాప్ లో ముందుగా కాలుష్యానికి అత్యంతగా లోన్ అయ్యే ప్రాంతాల్లో గల రమేష్ హాస్పిటల్, కాలేశ్వరం రోడ్డు రెండు ప్రాంతాలలో నిపుణులు చేసిన పరిశోధనలో వారు పరిశీలించిన అంశాలను వివరించారు. దానికి అనుగుణంగా ఆంధ్రప్రదేశ్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్, విజయవాడ నగరపాలక సంస్థ, ఆంధ్రప్రదేశ్ రవాణా శాఖ, తీసుకోవలసిన చర్యలను తెలిపారు.



ఈ వర్క్ షాప్ లో ఆర్త గ్లోబల్ ప్రోగ్రామ్ మేనేజర్ వివేక్ వైద్యనాథన్, ఎనర్జీ రిసోర్సెస్ ఇన్స్టిట్యూట్ ఫెలో అండ్ అసోసియేట్ డైరెక్టర్ డాక్టర్ అంజు గోయల్ వక్తలుగా నిర్వహించగా చీఫ్ ఎన్విరాన్మెంట్ సైంటిస్ట్ ఎం శ్రీరంజని, ఆర్టీవో కే వెంకటేశ్వరరావు, ఏపీఎస్ఆర్టీసీ డిపో మేనేజర్ కే బసవయ్య, స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ స్టేట్ కోఆర్డినేటర్ ఎం వినయ్ తేజ, స్కూల్ ఆఫ్ ప్లానింగ్ అండ్ ఆర్కిటెక్చర్ విజయవాడ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ ప్రశాంతి రావు, ఎన్విరాన్మెంటల్ ఎడ్యుకేషన్ సెంటర్ కే వెంకటరత్నం, విఎంసి ఎన్విరాన్మెంట్స్ సిబ్బంది పాల్గొన్నారు.

# డీఆర్సీలోని ప్రతి అంశంపైనా ప్రత్యేక దృష్టిపెట్టండి

**- విస్తృత ప్రజాప్రయోజనాలతో ముడిపడిన పనులను సత్వరం పూర్తిచేయాలి**

**- వ్యవసాయ, పారిశ్రామిక, సేవా రంగాల వృద్ధి దిశగా పయనించాలి**

**- సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల అమల్లో జిల్లాను నెం.1గా నిలపాలి**

**- అధికారులతో జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**

ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:

జిల్లా ఇన్చార్జ్ మంత్రివర్యుల మార్గనిర్దేశం, ప్రజాప్రతినిధుల సహకారంతో సంక్షేమ పథకాలతో పాటు అభివృద్ధి కార్యక్రమాల అమల్లో జిల్లాను నెం.1గా నిలిపేందుకు అధికారులు సమష్టిగా కృషిచేయాలని.. జిల్లా సమీక్షా కమిటీ (డీఆర్సీ) సమావేశంలో చర్చకు వచ్చిన, నిర్ణయం తీసుకున్న వివిధ అంశాల కార్యాచరణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అధికారులను ఆదేశించారు.నవంబర్ 30న విజయ వాడ, ఇరిగేషన్ కాంపౌండ్లోని రైతు శిక్షణ కేంద్రంలో జిల్లా ఇన్చార్జ్ మంత్రివర్యులు సత్యకుమార్ యాదవ్ అధ్యక్షతన జిల్లా సమీక్షా కమిటీ (డీఆర్సీ) సమావేశం జరిగింది. ఈ సమావేశంలో 34 శాఖల పరిధిలోని అభివృద్ధి పనులు, కార్యక్రమాలపై సమీక్షించారు. సమావేశంలో ప్రజాప్రతినిధులు వివిధ అంశాలను లేవనెత్తారు. ఈ అంశాలపై ఆయా శాఖలు ఏ మేరకు కార్యాచరణ రూపొందించు కున్నాయి? ప్రస్తుత పురోగతి ఏమిటి? తదితర అంశాలపై కలెక్టర్ లక్ష్మీశ మంగళవారం పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. వ్యవసాయ, అనుబంధ



రంగాల శాఖలతో పాటు మార్కెటింగ్, పర్యాటకం, ఏపీసీపీడీసీఎల్, గృహ నిర్మాణం, నైపుణ్యాభివృద్ధి, పరిశ్రమలు తదితర శాఖల వారీగా చర్చించారు. వ్యవసాయ మార్కెట్ కమిటీల ఆదాయంలో 20 శాతం మొత్తంతో లింకు రోడ్ల అభివృద్ధి, రైతుల నుంచి సేకరించిన పత్తిని జిన్నింగ్ మిల్లులకు తరలింపు ఏర్పాట్లు, రైతు బజార్ల ప్రక్షాళన, పంట నష్టాలకు సంబంధించి కౌలు రైతులకు పరిహారం, ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన (పీఎంఎఫ్బీవై)పై రైతులకు అవగాహన, తుమ్మల పాలెం ఎత్తిపోతలకు అంతరాయం లేని విద్యుత్ సరఫరా, పోలంపల్లి ప్రాజెక్టు మరమ్మ తుపనులు, అమృత్ పథకం పనులు, జల్ జీవన్ మిషన్ పనుల సమగ్ర ప్రాజెక్టు నివేదికల రూపకల్పన, చిన్ననీటి వనరుల అభివృద్ధి, పర్యాటక అభివృద్ధి తదతర అంశాలపై చర్చించారు. డీఆర్సీలో ప్రజాప్రతినిధులు లేవనెత్తిన అంశాలకు సంబం ధించిన పురోగతిపై ఎప్పటికప్పుడు సమీక్షించనున్నట్లు తెలిపారు. విస్తృత ప్రజా ప్రయోజనాలతో ముడిపడిన పనులను యుద్ధప్రాతిపదికన పూర్తిచేసేందుకు కృషి చేయాలని, అవసరమైన వాటికి ప్రతిపాదనలు రూపొందించాలని కలెక్టర్ లక్ష్మీశ అధి కారులను ఆదేశించారు. సమావేశంలో సిపిఓ వై.శ్రీలత, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి పోలవరం పర్యటనలో నిర్వాసితులను పట్టించుకోకపోవడం విచారకరం

## - సిపిఎం మండల కార్యదర్శి కారం భాస్కర్ డిమాండ్.

ప్రజాభూమి, బుట్టాయగూడెం.



ఈ నెల 16వ తేదీన పోలవరం ప్రాజెక్టు సందర్శనకు వచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిర్వాసితుల గురించి మాట్లాడకపోవడం విచారకరమని సిపిఎం మండల కార్యదర్శి కారం భాస్కర్ విమర్శించారు. స్థానిక పత్రికలకు మంగళవారం విడుదల చేసిన ఒక పత్రిక ప్రకటనలో రాష్ట్ర ప్రభుత్వంకు ప్రాజెక్టు నిర్మాణంపై ఉన్న శ్రద్ధ ప్రాజెక్టు కోసం సర్వం త్యాగం చేసిన నిరాశ్రయులైన నిర్వాసితులకు పరిహారం, పునరావాసం,యువతకు ప్యాకేజి వంటి వాటిపై లేదని మండిపడ్డారు. నిర్వాసితుల పునరావాసం, పరిహారం పై ముఖ్యమంత్రి తన పర్యటనలో మాట్లాడకపోవడం దురదృష్టకరమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం 41:15 మీటర్లకే ప్రాజెక్టు నిర్మాణం అనడం సబబు కాదన్నారు. 2022సంవత్సర వరదల ఆధారంగా ముంపు ప్రాంతం, మండలాలు యూనిట్ గా పరిహారం, పునరావాసం కల్పించాలని డిమాండ్ చేశారు.ఇప్పటికైనా పునరాలోచన చేయాలని, లేని పక్షంలో నిర్వాసితులతో ఆందోళన చెపడతామని హెచ్చరించారు.

# వధూవరులను ఆశీర్వదించిన కూటమి నాయకులు

ప్రజా భూమి, జీలుగుమిల్లి



నిండా నూరేళ్లు సుఖ సంతో షాలతో పిల్లాపాపలతో సంసారాలు సాగించాలని పోల వరం శాసనసభ్యులు బాల రాజు దీవించారు. కొయ్యల గూడెం మండలంలోని సురేష్ కన్వెన్షన్ నందు జరిగిన అంకాలగూడెం గ్రామానికి చెందిన మన్నీడి సత్యనారాయణ కుమారుడి వివాహ రిసెప్షన్ కు పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు హాజరై వధూవరులు (శ్రీనివాస్,సుష్మాంజలి) నూతన దంపతులను ఆరీర్వదించారు. అనంతరం కొయ్యలగూడెం పొగాకు బోర్డు అధ్యక్షులు కాకర్ల వివేకానంద పుట్టినరోజు వేడుకల్లో పాల్గొని,కేక్ కట్ చేయించి ఆయనకు శుభాకాంక్షలు తెలిపిన తెలిపారు .ఈసందర్భంగా వివేకానంద కి ఎమ్మెల్యే శాలువా కప్పి, బహుమతిని అందించారు.ఈ కార్యక్రమంలో జిల్లా జనసేన కార్యదర్శి గడ్డమణుగు రవి కుమార్ , ట్రైకార్ చైర్మన్ బోరగం శ్రీనివాసులు ,కొయ్యలగూడెం మండల అధ్యక్షులు తోట రవి ,పట్టణ అధ్యక్షులు మాదేపల్లి శ్రీనివాస్ ,ఏపూరి సతీష్, దుగ్గిన శ్రీను ,తెలుగుదేశం కొయ్యలగూడెం పట్టణ అధ్యక్షులు జేష్ఠ రామకృష్ణ మరియు కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు

# ఉచిత గుండె వైద్య శిబిరం

ప్రజా భూమి, ద్వారకాతిరుమల



మండలంలోని జి. కొత్తపల్లి గ్రామంలో పేద ప్రజలకు సేవ చేయాలి అనే ధృడ సంకల్పంతో గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు రేగంటి రాంబాబు ఆధ్వర్యంలో మంగళవారం ఉదయం 11 గంటలకు గ్రామ సచివాలయం వద్ద విజయవాడ ప్రముఖ గుండె వైద్య నిపుణులు డాక్టర్ వై వి రావు హాస్పిటల్ సిబ్బంది వారిచే ఉచిత గుండె వైద్య శిబిరం ఏర్పాటు చేశారు.ఆయన మాట్లాడుతూ పేద ప్రజలు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించి ఇలాంటి వైద్య శిబిరాలను ఉపయోగించుకోవాలని. దూరప్రాంతాలకు వెళ్లి చేయించుకోవడానికి ఖర్చులతో కూడిన పని అని పేదలకు అందుబాటులో ఇటువంటి ఉచిత వైద్య శిబిరాలను ఏర్పాటు చేశామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కస్య శ్రీహరి ఐ ఎస్ రాఘవాపురం మాజీ సర్పంచ్ పోతన ధర్మయ్య, జిలుగుల సి సిద్ధా రావు, యలమంచిలి బాబి, ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నేత్రపర్వంగా ధనుర్మాస ఉత్సవం

ప్రజా భూమి, ద్వారకాతిరుమల



ధనుర్మాసం సందర్భంగా విలాస మండపంలో కొలువుతీరిన స్వామివారి ధనుర్మాస ఉత్సవం చూపరులకు కనువిందు చేసింది. ధనుర్మాస ఉత్సవాలను పురస్కరించుకుని మంగళవారం ఉదయం జరిగిన స్వామివారి తిరువీధి సేవ అనంతరం మండపంలో జరిగిన ఉత్సవాన్ని భక్తులు కనులారా తిలకించి తరించారు. అశ్వాలు గజలక్ష్మి ముందు నడుస్తుంటే తలక్క మోహనంపై కొలువుతీరిన స్వామి వారు గోదాదేవితో కలిసి క్షేత్ర పురవీదులలో ఊరేగారు. అనంతరం విలాస మండపంలో స్వామివారి పూజలు నిర్వహించి హారతులు ఇచ్చి భక్తులకు తీర్థప్రసాదాలు అందించారు.

# ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో గ్రామాలలో విస్తృత దాడులు

ప్రజాభూమి,చింతలపూడి



ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో గ్రామాలలో విస్తృతంగా దాడులు నిర్వహిస్తున్నామని ఎక్సైజ్ పి అశోక్ చెప్పారు. ప్రోహిబిషన్ %d% ఎక్సైజ్ డిప్యూటీ కమీషనర్ ,ఏలూరు, శ్రీలత మేడమ్ మరియు డిస్ట్రిక్ట్ ప్రోహిబిషన్ %d% ఎక్సైజ్ ఆఫీసర్ (డీపీవు ) ఏలూరు జిల్లా వారి ఆదేశాలు ప్రకారం చింతలపూడి ప్రొహిబిషన్ %d% ఎక్సైజ్ స్టేషన్ పరిది లో గల చింతలపూడి మండలం పాత చింతలపూడి గ్రామంలో నాటు సారాయి స్థావరాల పై దాడులు నిర్వహించగా నాగిరెడ్డిగూడెం గ్రామమునకు చెందిన బొల్లవరపు మోహనరావు అను వ్యక్తి వద్ద నుండి (2) లీటర్ల నాటు సారయిను స్వాధీన పరుచుకొని, అతనను అదుపులో తీసుకొని స్థానిక ఎక్సైజ్ స్టేషన్ చింతలపూడి నందు కేసు నమోదు చేయడమైనది!అలాగే లింగపాలెం మండలం వెస్ట్ యడవల్లి గ్రామము లో నాటు సారాయి తయారీకి పనికి వచ్చే మూడు ప్లాస్టిక్ డ్రమ్ములలో నిల్వ ఉంచిన సుమారు 100 లీటర్ల పరిమాణము లో ఉన్న మొత్తం (300) లీటర్ల బెల్లపు ఊటను పూర్తిగా ధ్వంసం చేసి,సంబధిత వ్యక్తి గురించి స్థానిక ఎక్సైజ్ స్టేషన్ చింతలపూడి అధికారులచే గ్రామం లో విచారణ చేపట్టినట్లు చెప్పారు.ఈ దాడులలో స్థానిక చింతలపూడి ఎక్సైజ్ ఎస్.ఐ.లు ఆర్.వి.ఎల్.నరసింహారావు ,అబ్దుల్ ఖలీల్, మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# కూటమి నాయకుల్లో నీటి సంఘాలు సంబరాలు

## తెలుగుదేశం పార్టీ ఆఫీసులో సంబరాలు జరుపుకున్న నీటి సంఘం డిసి చైర్మన్ ముఖ్య అతిథిగా పాల్గొన్న వర్మ

ప్రజా ప్రతినిధి పిఠాపురం



కాకినాడ జిల్లా పిఠాపురం పట్టణంలో తెలుగుదేశం పార్టీ ఆఫీసులో టిడిపి జనసేన బిజెపి కూటమి నాయకులు సంబరాలు జరుపుకున్న నీటి సంఘం డి సీ చైర్మన్ సోము సత్యనారాయణ డిస్ట్రిబ్యూషన్ కమిటీలు ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా మాజీ ఎమ్మెల్యే ఎస్ వి ఎస్ ఎన్ వర్మ నీటి సంఘం డిసి చైర్మన్ డిస్ట్రిబ్యూషన్ కమిటీలు మర్యాదపూర్వకంగా కలిసి సాల్వ వేసిసత్కరించారు నెగ్గిన నీటి సంఘం నాయకులను వర్మ అభినంది ంచారు .మంగళవారం నాడు నీటి సంఘాలు ఏలేరు, పి.బి.సి.లు పరిధిలో గల డిస్ట్రిభ్యుసన్ కమిటి చైర్మన్ గా పిఠాపురం టౌన్ ఏలేరు DC చైర్మన్ గా సోము సత్యనారాయణ, పి.బి.సి. 2 DC చైర్మన్ గా అనిశెట్టి సత్యానంద రెడ్డి మరియు ఏలేరు DC బి6 వైస్ చైర్మన్ గా ఎలుబండి గంగా వెంకటరమణ (బాబులు ), పి.బి.సి. -1 DC వైస్ చైర్మన్ గా కఠారి రాజుబాబు ఎన్నికైన సందర్భంగా మాజీ ఎమ్మెల్యే వర్మ గారిని పిఠాపురం పార్టీ కార్యాలయం నందు కలిసారు. అనంతరం వారిని అభినందించి గెలిచిన వారు అందరూ భాద్యతగా రైతులకు ఏ విధమైన ఇబ్బంది కలగకుండా సాగు నీటి పంపకంలో, శ్రద్ధగా పని చేయాలనీ సూచించారు. పిబీసీపి ఠాపురం బ్రాంచ్ కెనాల్ విషయానికి వస్తే తుని వరకూ చూడవలసిన భాద్యత మీకు ఉందని, ఏలేరు విషయానికి వస్తే శివారు ఆయుకట్టు వరకూ సాగు నీటి భాద్యత కలదని, చంద్రబాబు నాయుడు గారు రాగానే పురుషోత్తపట్నం తెచ్చి ఏలేరు ప్రాజెక్ట్ లో నీరు నిండుకుండలా నింపి ఉంచడం జరిగింది. పిఠాపురం బ్రాంచ్ కెనాల్ కి మన హక్కులు, సామర్లకోటలో నీరు లెవెల్ మైంట్ నెన్స్ కోసం నాతో పోరాడం చేసిన నాయకులకు, రైతులకు తెలిసని, రైతులకు అండగా తెలుగుదేశం పార్టీ, కూటమి పార్టీలు ఉంటాయని, అందరూ కలిసి కట్టుగా ఏ విధమైన విబేధాలు లేకుండా పని చేస్తూ రైతులు పంటలు పుష్కలంగా పండే విధంగా ముందుకు సాగాలని వారందరికి తెలియజేస్తూ గెలిచిన వీరందరికీ కూడా తెలుగుదేశం, జనసేన DC కమిటీ వారికీ ధన్యవాదములు తెలియజేసారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# జగ్గంపేట, కిర్లంపూడి నీటి వినియోగదారుల సంఘం చైర్మన్లు గా నీలం శ్రీనివాస్, బస్వా వీరబాబు, వైస్ చైర్మన్ లుగా కంటే రామారావు (బుల్లబ్బులు) శరకణం వీర వెంకటరమణ

## శుభాకాంక్షలు తెలియజేసిన జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ

ప్రజా భూమి జగ్గంపేట







పెద్దాపురం ఏలేరు ప్రాజెక్ట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వారి కార్యాలయంలో ఏలేరు ప్రాజెక్టు ఇరిగేషన్ పథకం నీటి పంపిణీ సంఘం (డిసి) నేటి వినియోగదారుల సంఘం అధ్యక్షులు ఎన్నిక నిర్వహించారు.ఏలేరు ఆయకట్టు నీటి పంపిణీ సంఘం (డి సి) జగ్గంపేట, కిర్లంపూడి నీటి వినియోగదారుల సంఘం చైర్మన్ లు గా నీలం శ్రీనివాస్, బస్వా వీరబాబు వైస్ చైర్మన్ గా కంటే రామారావు (బుల్లబ్బులు), శరకణం వీర వెంకటరమణ జగ్గంపేట, కిర్లంపూడి పరిధిలోని ఏలేరు ఆయకట్టు నీటి సంఘం అధ్యక్షులు ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నికైన చైర్మన్ నీలం శ్రీను, బస్వా వీరబాబు వైస్ చైర్మన్ కంటే రామారావు, శరకణం వీర వెంకటరమణ లను ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేసిన జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ, ప్రత్తిపాడు శాసనసభ్యురాలు వరుపుల సత్యప్రభ ఈ కార్యక్రమంలో కాకినాడ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ తుమ్మల రామస్వామి (బాబు) కిర్లంపూడి ఎంపీపీ తోట రవి, తోట గాంధీ, చదరం చంటిబాబు , ఏలేశ్వరం ఎంపీపీ గొల్లపల్లి నరసింహామూర్తి (బుజ్జి) బస్వా వీరబాబు, వీరం రెడ్డి కాశిబాబు, భూపాలపట్నం ప్రసాద్, కంచుమర్తి రాఘవ, గ్రంథం ఈశ్వరరావు, జ్యోతుల రాంబాబు, బోదిరెడ్ల సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

# డెడ్కో గృహాలను పరిశీలించిన జనసేన సభ్యులు

ప్రజా భూమి జగ్గంపేట



పెద్దాపురం నియోజకవర్గం వాలు తిమ్మాపురం వెళ్లే రహదారిలో ఉన్న ఏపీ డిట్కో గృహ సముదాయాలను ఏపీ టిట్కో కార్పొరేషన్ చైర్మన్ శ్రీ వేములపాటి అజయ్ కుమార్ గారు కాకినాడ అర్బన్ డవలప్మెంట్ అథారిటీ చైర్మన్ శ్రీ తుమ్మల రామస్వామి బాబు గారితో కలిసి పరిశీలించిన జగ్గంపేట జనసేన ఇంచార్జ తుమ్మలపల్లి రమేష్.. గృహ సముదాయాలు లబ్ధిదారులతో మాట్లాడి వాళ్ళ సమస్యలు తెలుసుకుని సమస్యను పరిష్కారకి కృషి చేస్తామని తెలియజేసారు

# డొక్కా సీతమ్మ క్యాంటీన్లో అన్నదానం

## తుమ్మలపల్లి రమేష్ ఆధ్వర్యంలో ప్రతి మంగళవారం జగ్గంపేట సెంటర్లో నిర్వహన

ప్రజా భూమి జగ్గంపేట



నియోజకవర్గ కేంద్రమైన జగ్గంపేటలో పాత పోలీస్ స్టేషన్ వద్ద ప్రతీ మంగళవారం జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ ఆధ్వర్యంలో డొక్కా సీతమ్మ ఉచిత క్యాంటీన్ ను నిర్వహిస్తున్నారు . ఈరోజు కార్యక్రమానికి తుమ్మలపల్లి రమేష్ హాజరై స్వయంగా భోజనాలు వడ్డించడం జరిగింది.ఈరోజు ఈ డొక్కా సీతమ్మ క్యాంటీన్ ద్వారా 500 మంది భోజనాలు స్వీకరించడం జరిగింది.ఈ కార్యక్రమం లో సూరంపాలెం బాలు, ఉలిసి ఐరాజు,రాజనాల శ్రీను,సూరపురెడ్డి నరేష్,మాదారపు వీరబాబు, సత్తి సోమరాజు,కాయల మణికంఠ, పాలెం బాబీ,గంధం శ్రీనివాస్,కనకరాజు, స్వామి %జూంజూ౨%,ఇతర నాయకులు పాల్గొన్నారు.

# జగ్గంపేట వాకర్స్ హెల్త్ క్లబ్ ఆధ్వర్యంలో కొత్త కొండబాబుకు ఘన సన్మానం

ప్రజా భూమి జగ్గంపేట





స్థానిక గోకవరం రోడ్డులోని రాష్ట్ర ప్రభుత్వ పేన్షనర్స్ భవనంలో వాకర్స్ హెల్త్ క్లబ్ అధ్యక్షులు ముమ్మడి వరపు సురేష్ ఆధ్వర్యంలో రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ కొత్త వెంకటేశ్వరరావు (కొండబాబు) ను ఘనంగా సత్కరించి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగ్గంపేట వాకర్స్ క్లబ్ స్థాపించిన ఘనత కొత్త కొండబాబుకే దక్కుతుందని ఆయన అనేక సామాజిక సేవా కార్యక్రమాలు చేస్తూ ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ఆశీస్సులతో ఈరోజు రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ గా నియమితులైన శుభ సందర్భంగా వారిని ఘనంగా సత్కరించుకోవడం జరుగుతుందని మరెన్నో ఉన్నత పదవులు అధిరోహించాలని పలువురు వారి సేవలను కొని ఆడారు. ఈ కార్యక్రమంలో తోలేటి సూర్యనారాయణ, మల్లేశ్వరరావు మాస్టారు, వి నాగసత్య, కొత్త నాగ పండు, చంద్రమౌళి వెంకట శాస్త్రి, సమ్మిటి సాయిరాం, పులపర్తి శంకర్, మానేపల్లి సతీష్, పొట్టి రాజేష్, పి జోగిరాజు, కర్రీ సత్తిబాబు, అక్షర కాలేజ్ మున్సిపల్ నీలం చక్రధర్, రిటైర్డ్ ఎంఈఓ ఉదయభాస్కర్ చౌదరి, గద్దె మారుతి, కోడూరి శ్రీను, ఎస్ వెంకన్న బాబు వాకర్స్ హెల్త్ క్లబ్ సభ్యులు, పే న్షనర్స్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# ద్విచక్ర వాహనాల చోరీ కేసులో నిందితుడికి జైలు

ప్రజాభూమి వీరవాసరం

వీరవాసరం పోలీసు స్టేషన్ పరిధిలో ద్విచక్ర వాహనాల దొంగతనాలపై నమోదైన రెండు కేసులకు సంబంధించి భీమవరం మొదటి ఏజేఎఫ్సీఎం కోర్టు ప్రిన్సుల్ సివిల్ జడ్జి జి. సురేష్ బాబు వీరవాసరం మండలం మడుగుపోలవరం పంచాయతీ పరిధిలోని జొన్నలపాలెం 1 గ్రామానికి చెందిన వేంద్ర చంద్రశేఖర్ కు ఒక కేసులో 9 నెలలు, మరొక కేసులో 10 నెలల జైలు రూ.200 జరిమానా విధిస్తూ తీర్పును వెల్లడించినట్లు ఎస్సై ఎం. రాజకుమార్ మంగళవారం తెలిపారు. 2024 జనవరిలో మండలంలో ద్విచక్ర వాహనాలు అపహరణకు గురయ్యాయంటూ అందిన ఫిర్యాదులతో అప్పటి ఎస్సై పి. రమేష్ రెండు కేసులు నమోదు చేశారు. దర్యాప్తు వేగం పెంచి ముద్దాయి చంద్రశేఖర్ను గుర్తించి అరెస్టు చేసి రిమాండుకు తరలించారు. కేసు విచారణకు సీఐ బి. శ్రీనివాసరావు, ఎస్సై ఎం. రాజ్కుమార్ కు సహకరించినట్లు కోర్టు కానిస్టేబుల్ పి. నానిబాబు తెలిపారు.

## ప్రత్తిపాడు మండలంలో బిజెపి బూత్ స్థాయి అధ్యక్షులు నియామకం

### జిల్లా బి జె పి ఉపాధ్యక్షుడు ఉమ్మడి వెంకట్రావు



ప్రజా భూమి ప్రత్తిపాడు

ప్రత్తిపాడుమండలంలోని వివిధ గ్రామాల్లో భారతీయ జనతా పార్టీ బూత్ స్థాయి అధ్యక్షులను నియమకాలు చేపట్టింది జరిగింది.ఈ సందర్భంగా కాకినాడ జిల్లా భారతీయ జనతా పార్టీ ఉపాధ్యక్షులు ఉమ్మిడి వెంకట్రావు మాట్లాడుతూ.... పార్టీని బూత్ స్థాయి నుంచి పార్టీని బలోపేతం చేయడం కొరకు ప్రత్తిపాడు మండలం గజ్జనపూడి గ్రామంలో102వ బూత్లో కేశవరపు. వెంకటరమణని బండారు.సూర్యనారయణ ప్రతిపాదించారు 103 వ బూత్ లోబండారు. సూర్యనారాయణని కేసవరపు.వెంకటరమణ ప్రతిపాదించారు ప్రత్తిపాడు మండలం రిటర్నింగ్ ఆఫీసర్ పతివాడ. వేంటేశ్వర రావు ఏఆర్ఓ రాయి.గంగాధర్ సమక్షంలో నియామపకం జరిగినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రత్తిపాడు మండలం ఊపాధ్యక్షులు ఊటా. వీరబాబు కార్యకర్తలు కడారి.నాగేశ్వరరావు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## రిటైర్డ్ ఉద్యోగుల సమస్యలు పరిష్కారానికి సత్వరం కృషి చేస్తా

### ప్రత్తిపాడు సబ్ ట్రెజరీ అధికారి సలీం ఖాన్



ప్రజాభూమి ప్రతినిధి ఏలేశ్వరం

ఏలేశ్వరం మండలం లోని విశ్రాంత ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని ప్రత్తిపాడు సబ్ ట్రెజరీ ఆఫీసర్ ఎం.డి సలీంఖాన్ హామీ ఇచ్చారు. పెన్షనర్స్ డే పురస్కరించుకుని స్థానిక పెన్షనర్స్ కార్యాలయంలో మంగళవారం ఎం.డి ఇబ్రహీం ఖాన్ అధ్యక్షతన జరిగిన సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా సలీం ఖాన్ మాట్లాడుతూ విశ్రాంత ఉద్యోగులకు రావలసిన పెన్షన్ తో పాటు ఇతర ప్రభుత్వ రాయితీలు వెంటనే అందేలా చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం పలువురు సీనియర్ విశ్రాంత ఉద్యోగులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉద్దగిరి సోమరాజు, పొన్నాడ జోగిరాజు, ఏబీవీ ప్రసాద్, వసంత ప్రసాదరావు, గంగాధర్ రావు, చెన్నప్రగడ సత్య గాంధీ, అనపర్తి సూర్యనారాయణ మూర్తి, ఉడతా రామచంద్రరావు, వాసా పుల్లయ్య, విశ్రాంత ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## చిన్నింపేట జీడి పిక్కల పరిశ్రమ కార్మికులకు ప్రత్తిపాడు న్యాయవాదులు మద్దతు



ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం

ఏలేశ్వరం మండలం చిన్నింపేట జీడిపిక్కల పరిశ్రమ తెరిపించి, కార్మికులందరూ ఉపాధి కాపాడాలని కోరుతూ కార్మికులు 32వ రోజు పరిశ్రమ ముందు ధర్నా నిర్వహించడం జరిగింది.ఈ ధర్నా శిబిరానికి ఐలాజ్ రాష్ట్ర నాయకులు బుగత శివ, ఐలు జిల్లా కార్యదర్శి ఆకాశపు నాగమల్లేశ్వరరావు హాజరై మద్దతు తెలియజేశారు.ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ కార్మికులకు న్యాయవాదులు ఏ విధమైన సహకారం అందిస్తామని అన్నారు. కార్మికులు ఈ ఉద్యమాన్ని మరింత ఉదృతం చేయాలని అన్నారు. యాజమాన్యం కార్మికులను ఇలా అన్యాయంగా రోడ్డుపై పడవేసి వెళ్లిపోవడం సరికాదని, కార్మికులు కష్టార్జితంతో పనిచేసి ఎంతో లాభాలు చేకూర్చాలని అప్పుడు ఆ కార్మికులకు ఎటువంటి లాభాల్లో వాటా ఇవ్వలేదని ఇప్పుడు నష్టం వస్తే ఎలా చెప్తారని వారు అన్నారు. ప్రభుత్వం అనుమతి ఇవ్వకుండా మూసివేసిన యాజమాన్యంపై చట్టం ప్రకారం ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని అన్నారు .పరిశ్రమను కాపాడి కార్మికులకు ఉపాధి ఇవ్వాలని అన్నారు. ఈకార్యక్రమంలో సిఐటియు జిల్లా వర్కింగ్ కమిటీ సభ్యుడు రొంగల ఈశ్వరరావు,ఎ.వీరబాబు, కె.చక్రధర్, గోవిందు,ధర్మజీ,కాంత రావు,వీరబాబు, ఎస్.జయలక్ష్మి, టి.దేవి,పాపారత్నం,అన్నపూర్ణ,ఎం.లక్ష్మీదుర్గ,వై.నాగమణి తదితరులు పాల్గొన్నారు.

## ఏలేరు జలాశయ డిస్ట్రిబ్యూటరీ కమిటీ నూతన అధ్యక్ష కార్యదర్శ ఎన్నికలు ఏకగ్రీవం




ప్రజా భూమి పెద్దాపురం

పెద్దాపురంలో ఏలేరు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కార్యాలయంలో ఎన్నికల అధికారి ఈ.శేషగిరి సమక్షంలో ఏలేరు జలాశయ పరిధిలో గల ఆరు డిస్ట్రిబ్యూటరీ కమిటీలకు జరిగిన ఎన్నికలలో ఎన్డీఏ కూటమి తరపున కమిటీల అధ్యక్షులను , ఉపాధ్యక్షులను ఏకగ్రీవంగా మంగళవారం ఎన్నుకోవడం జరిగింది.ఈ సందర్భంగా ఏకగ్రీవంగా ఎన్నికైన అధ్యక్షులు,ఉపాధ్యక్షులు సభ్యులకు అందరికీ అభినందనలు ప్రత్తిపాడునియోజకవర్గ శాసన సభ్యురాలు వరుపుల సత్యప్రభ రాజా కాకి నాడ జిల్లా అర్బన్ డెవలప్మెంట్ చైర్మన్ తుమ్మల రామస్వామి (బాబు ) శుభాకాంక్షలు తెలిపి అభినందించారు.ఈ కార్యక్రమంలో ఎన్డిఏ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యుత్ సంస్థల్లో అవినీతి ఇంతింతకాదయా!! ట్రూఅప్ స్మార్ట్ భారాలు అంతేనయా!!

### పౌరసంక్షేమసంఘం



ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ

విద్యుత్ సంస్థల్లో డైరెక్టర్ల పోస్టుల కోసం ఒక్కో పోస్ట్ కు రూ.2 కోట్లు మామూళ్లు చెల్లించి జెన్ కో ట్రాన్స్ కో లకు చెందిన 3డిస్కంల పరిధిలోని ఏపీఎస్ పిడీసిఎల్ ఎపి సీపీడి సిఎల్ ఎపిఈపి డీసిఎల్ లో హోదాలు వెలగబెడుతున్న యంత్రాంగం వైఖరితో విద్యుత్ అవినీతి ఎంతగా ఉందో అంతే రీతిగా వినియోగదారు లపై కరెంటు బిల్లుల షాక్ వుందని పౌర సంక్షేమ సంఘం పేర్కొంది. కరెంటుబిల్లు సకాలంలో కట్టకపోతే 10రోజుల్లో పెనాల్టీతో మరో 10రోజుల్లో అదనపు పెనాల్టీ తో కట్టుకునే వెసులు బాటు ఇచ్చిన ప్రభుత్వ విద్యుత్ సంస్థలు స్మార్ట్ మీటర్లు ప్రవేశ పెడు తుండడం వలన ముందుగా డబ్బు చెల్లిస్తే తప్ప కరెంటు సరఫరా కాని దుస్థితి వుంటుందని సామాన్య మధ్య తరగతికి రోజు వారీ వేతనంతో స్వల్ప జీతాలతో జీవించే సామాన్యులకు కరెంటు సౌకర్యం కడుదుర్భరం గా తయారయ్యే దుస్థితి దాపురిస్తుందని పౌర సంక్షేమ సంఘం ఆందోళన వ్యక్తం చేసింది. ఒక కె వి వాట్స్ మీద సింగిల్ ఫేజ్ గృహంలో టూఫేజ్ కనెక్షన్ అవసరం లేకుండా 2ఏసి లున్నా వినియోగం బిల్లు వస్తుందని స్మార్ట్ మీటర్ ఏర్పాటు చేస్తే రెండు ఏసీ ల వలన ఓవర్ లోడ్ గా సప్లై వచ్చే అవకాశం వుండదన్నా రు. అదనపు లోడ్ తీసుకోవాల్సి ఉంటుంద ని యూనిట్ రేటు మరింత రెట్టింపవుతుం దన్నారు. కమర్షియల్ అవసరాలకు స్మార్ట్ మీటర్ ఏర్పాటు వలన వ్యాపార అవసరాల రీత్యా ఇబ్బంది వుండక పోవచ్చు కానీ గృహ అవసరాల కరెంటు కనెక్షన్లకు స్మార్ట్ మీటర్లు బిగించడం వలన కరెంటు యూనిట్ల రేట్ల భారాలు తీవ్రంగా వుండే దుస్థితి దాపురిస్తుందన్నారు. ఇప్పటికే ఎన్నికల హామీల ఉల్లంఘనతో గత ఏడాది కరెంట్ వాడకంపై ట్రూఅప్ చార్జీల పేరిట ప్రస్తుత బిల్లు 1,500వస్తే ట్రూ అప్ ఛార్జ్ గా బిఇఎఫ్ ఏఎఫ్టి పేరిట 1,500 కలిపి 3వేలు వసూలు విధించిన కూటమి ప్రభుత్వం ఇది చాలదన్నట్టుగా జనవరి నుండి మరో అదనపు భారం స్మార్ట్ మీటర్ బిగింపు భారాలు మోపడం మంచి ప్రభుత్వం చేసే పనిగా లేదని ప్రజలు భావిస్తున్నారని మానసికంగా ఆందోళన చెందుతున్నారని పౌర సంఘం కన్వీనర్ సామాజిక వేత్త దూసర్లపూడి రమణ రాజు పేర్కొన్నారు. కరెంటు చార్జీల అదనపు భారాలపై పునరాలోచన చేయకుంటే ప్రజావ్యతిరేకత తీవ్రంగా నెలకొనే అవకాశం వుందన్నారు.

## ఏలేశ్వరం ప్రజాపరిషత్ కార్యాలయంలో "స్థాయికరించిన సుస్థిర అభివృద్ధి లక్ష్యాలు పై శిక్షణ.

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం



ఏలేశ్వరం మండల ప్రజా పరిషత్ కార్యాలయం లో మంగళవారం నాడు డైరెక్టర్, ఏ పి ఎస్ ఆర్ డి అండ్ పి ఆర్ విజయవాడ వారి ఆదేశములు అనుసరించి మండల స్థాయి "స్థాయికరించిన సుస్థిర అభివృద్ధి లక్ష్యాలు" పై శిక్షణ కార్యక్రమం మండల ప్రజా పరిషత్ కార్యలయం ఏర్పాటు చేసారు. ఈ శిక్షణ కార్యక్రమం 17 తేది న మరియు 18 వ తేదిలాల్లో నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో తెలిపారు.మంగళవారం జరిగిన శిక్షణ కార్యక్రమంలో 12 గ్రామ పంచాయితీల సర్పంచ్లు, మండల స్థాయి అధికారులు, పంచాయితీ కార్యదర్శులు, గ్రామ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు. పేదరిక నిర్మూలన, ఆరోగ్యకరమైన గ్రామం, చైల్డ్ ఫ్రెండ్లీ విలేజ్, గ్రామంలో మంచి నీరు, క్లీన్ అండ్ గ్రీన్ వంటి ముఖ్య అంశాలపై శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఆయన చెప్పారు. రెండో రోజు 18 వ తేది న శిక్షణ కార్యక్రమంలో వాష్ (వాటర్ , శానిటేషన్ , అండ్ హైగినే ), సెల్ఫ్ సబ్బియంట్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ ఇన్ విలేజెస్, గుడ్ గవర్నన్స్ ఇన్ విలేజెస్ , ఉమెన్స్ ఫ్రెండ్లీ విలేజ్ వంటి అంశాలపై శిక్షణ ఇస్తున్నట్లు ఏలేశ్వరం ఎంపీడీవో తెలిపారు.

## కేఎస్పీఎల్ చెక్ పోస్ట్ వద్ద బియ్యం తనిఖీ చేసిన జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా..

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ



కాకినాడ పోర్టు నుంచి పిడిఎస్ బియ్యం అక్రమ ఎగుమతులను నిరోధించే చర్యల్లో భాగంగా రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు కాకినాడ సీ పోర్టు లిమిటెడ్ 2వ గేట్ వద్ద ఇటీవల నూతనంగా ఏర్పాటు చేసిన చెక్ పోస్ట్ ను ఆదివారం జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా.. పౌరసరఫరాలు, రెవెన్యూ, పోలీస్, పోర్ట్ అధికారులతో కలిసి పరిశీలించారు.ఇందులో భాగంగా ఆయన కేఎస్పీఎల్ పోర్టులో ఉన్న ఉషశ్రీ ట్రేడర్స్ కు చెందిన స్టఫ్ రైస్ కంటైనర్ల నుండి చెక్ పోస్ట్ టీమ్ తో నమూనాలు సేకరించి పరీక్షలు చేయించారు. ఈ నమూనాల పరీక్ష లలో ఫోర్టిఫైడ్ రైస్ కెర్నల్స్ లేనందున కంటైనర్లు లోని బియ్యం పీడీఎస్ ల బియ్యం కావని నిర్ధారించారు. ఈ సందర్భంగా జేసీ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల భద్రత నిమిత్తం ప్రతినెలా పంపిణీ చేస్తున్న బియ్యాన్ని రీసైక్లింగ్ చేసి అక్రమ ఎగుమతులు చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. తనిఖీలు పటిష్టంగా నిర్వహించేందుకు ఇటీవల నూతనంగా మరోక చెక్ పోస్టును కేఎస్పీఎల్ వద్ద ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ చెక్ పోస్ట్ ల వద్ద సుశిక్షుతులైన సిబ్బంది తనిఖీలు నిర్వహించిన అనంతరం వాహనాలకు గేట్ పాస్ ద్వారా అనుమతి ఇవ్వడం జరుగుతుందన్నారు. చెక్ పోస్ట్ వద్ద 24 గంటలు మూడు షిఫ్ట్ లలో రెవెన్యూ, పౌరసరఫరాల శాఖలకు చెందిన అధికారులతో కూడిన బృందం తనిఖీలు నిర్వహించి నమూనాలు సహకరించడం జరుగుతుందన్నారు. అనుమానిత నమూనాలను విశ్లేషణ నిమిత్తం పౌరసరఫరాల శాఖ జిల్లా ల్యాబ్ కు పంపించడం జరుగుతుందని జేసీ రాహుల్ మీనా తెలిపారు.

ఈ పరిశీలనలో జేసీ వెంట కాకినాడ డీఎస్పీ రఘువీర్ విష్ణు, ఇన్చార్జి పౌరసరఫరాల అధికారి అధికారిణి ప్రసన్న లక్ష్మీదేవి, పోర్టు అధికారులు, పౌర సరఫరాల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు

## నూతన సంవత్సరములో పకృతి పర్యావరణ సంఘం ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమాలు.

### సంఘం అధ్యక్షుడు డాక్టర్ సఖి రెడ్డి విజయబాబు.

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం

స్థానిక విజయ నర్సింగ్ హోమ్ నందు మంగళవారం ప్రకృతి పర్యావరణ పరిరక్షణ సంఘం అధ్యక్షులు డాక్టర్ ఎస్ విజయ బాబు అధ్యక్షతన జరిగిన సమావేశమునకు 15 మంది సభ్యులు హాజరైయ్యారు.గత నవంబర్ నెలలో జరిగినటువంటి కార్యక్రమాల గురించి గార్డెన్ పార్టీ, నంది వీధిలో మొక్కలు నాటే కార్యక్రమం గురించి, మొక్కలకు సెక్యూరిటీ గార్డ్ వేసినటువంటి డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపల్ ని కరోతు సత్యనారాయణ ని ,అభినందిస్తూ గార్డెన్ పార్టీలో భోజనాలు సమకూర్చినటు వంటి జ్యోతు ల శ్రీనివాస్ ని కూడ అభినందనలు తెలుపుతూ సంఘం కార్యదర్శి గోల్డ్ నాగేశ్వరరావు రిపోర్టుని సంఘం సభ్యులకు తెలిపారు. ప్రకృతి పర్యావరణ పరిరక్షణ అధ్యక్షులు డాక్టర్ సఖిరెడ్డి విజయబాబు మాట్లాడుతూ జనవరి 2 వ తేదీన నూతన సంవత్సరం సందర్భంగా సంఘం సభ్యులు అవసరాల కిషోర్ ఆయన సతీమణి దేవి చేతుల మీదుగాలింగంపర్తి రోడ్ లో గల కాళీ ప్రదేశాల్లో , తాళ్లూరి గొల్లజీ రావు బంకు ఎదురుగా ఉన్న ఖాళీ స్థలంలో మొక్కలు నాటడానికి అధ్యక్షులు తీర్మానించారు. ఆ మొక్కలకు నీటి వసతులు ఏర్పాటు చేయడానికి రెండవ వార్డ్ కౌన్సిలర్ దళే కిషోర్ బాబు బాధ్యత తీసుకుంటానని ఆయన చెప్పారు. దలే కిషోర్ బాబు కి సభాముఖంగా అభినందనలు తెలిపారు. ఏలేశ్వరం నగర పంచాయతీ చైర్ పర్సన్ అలమండ సత్యవతి చలమయ్య మన సంఘమునకు డస్ట్ బిన్ లు బహు కరిస్తానని వాగ్దానం చేశారు.వారి కూడా సభాముఖంగా అభినందనలు తెపారు.ఈ నెల 26 తేదీన సంఘం సభ్యులు ముత్యాల గంగరాజు గృహ ప్రవేశమునకు సభ్యులందరు నీ ఆహ్వానించడం జరిగిదన్నారు.నూతన సంవత్సర వేడుకలను పురస్కరించుకొని నూతన సంవత్సరం మొదటి రోజున మధ్యాహ్నం 12 గంటలకు పకృతి పరిరక్షణ సంఘము అధ్యక్షుడు ప్రముఖ వైద్య నిపుణులు డాక్టర్ విజయబాబు కిసంఘ సభ్యులంతా శుభాకాంక్షలు తెలియజేయుటకు నిర్ణయించారు. శుభాకాంక్షలు అనంతరం మధ్యాహ్నం భోజనం ఏర్పాటు చేయడం జరిగిందని కార్యదర్శి గోళ్ళ నాగేశ్వరావు వెల్లడించారు

## పుష్కర ఎత్తిపోతల పథకం పంపిణీ సంఘం (డిసి) జగ్గంపేట, పెద్దాపురం, తుని, ప్రత్తిపాడు నీటి వినియోగదారుల సంఘం అధ్యక్షులు ఎన్నిక

### హాజరైన కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జ్యోతుల నవీన్

### విజయం సాధించిన చైర్మన్ లకు శుభాకాంక్షలు తెలియజేసిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ

ప్రజా భూమి జగ్గంపేట



స్థానిక శ్రీరామ్ నగర్ లోని పోలవరం ఎడమ ప్రధాన కాలువ డివిజన్ నెంబర్ 3 కార్యనిర్వాహక ఇంజనీర్ వారి కార్యాలయంలో తోట వెంకటాచలం పుష్కర లిఫ్ట్ ఇరిగేషన్ పథకం పంపిణీ సంఘం (డిసి) నీటి వినియోగదారుల సంఘం అధ్యక్షుల ఎన్నిక ఎన్ పి రాజేశ్వరరావు ఈఈ ఎలక్షన్ ఆఫీసర్ గా ఆఫీసర్ నవీన్ ఉల్ హన్ ఏఈఈ అసిస్టెంట్ ఎలక్షన్ ఆఫీసర్ గా ఎన్నికల నిర్వహించారు. పుష్కర ఎత్తిపోతల పథకం నీటి సంఘాల అధ్యక్షులు అందరూ ఈ ఎన్నికల్లో పాల్గొని జగ్గంపేట డిస్ట్రిబ్యూషన్ కమిటీ చైర్మన్ గా అడబాల భాస్కరరావును వైస్ చైర్మన్ గా యల్లపు దొరబాబును, పెద్దాపురం కమిటీకి పాలకుర్తి లక్ష్మీపతిరావును వైస్ చైర్మన్ గా కుకూరి సత్యనారాయణ ను ప్రత్తిపాడు చైర్మన్ గా కాకిలేటి వీరరాజు (బాబ్జి) వైస్ చైర్మన్ గా కోలా గంగాధర్ ను, తుని చైర్మన్ గా కుర్ర వెంకటరమణ, వైస్ చైర్మన్ గా వెలనాటి గంగాధర్ ఎన్నికయ్యారు. వీరందరికీ ఎలక్షన్ ఆఫీసర్ నియామక పత్రాలు అందించారు. ఈ ఎన్నికలకు కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ హాజరై ఎన్నికల జరుగుతున్న తీరును పరిశీలించి విజయం సాధించిన చైర్మన్ లను వైస్ చైర్మన్ లను అభినందించారు. అనంతరం ఇర్రిపాక లో ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎన్నికల ఆఫీసర్స్ మాట్లాడుతూ పుష్కర ఎత్తిపోతల పథకం డిస్ట్రిబ్యూషన్ కమిటీ చైర్మన్ ఎన్నిక నిర్వహించామని ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయని ఎన్నికల్లో విజయం సాధించిన కమిటీ చైర్మన్ లకు వైస్ చైర్మన్ లకు శుభాకాంక్షలు తెలియజేస్తున్నామని తొందర్లోనే పుష్కర ప్రాజెక్టు కమిటీ చైర్మన్ ఎన్నికలు నిర్వహించడం జరుగుతుంది అని అన్నారు. ప్రభుత్వం తొందరలోనే నోటిఫికేషన్ విడుదల చేస్తుందని అన్నారు. నూతనంగా ఎన్నికైన మీ అందరి సహాయ సహకారాలతో పుష్కర కాలువను పూర్తిస్థాయిలో ఆ ఆధునికరించుకుందామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ వి ఎస్ అప్పలరాజు, మారిశెట్టి భద్రం, పోతుల మోహనరావు, కుంచే రాజా, కందుల చిట్టిబాబు, జీను మణి బాబు, అడబాల వెంకటేశ్వరరావు, పైడిపాల సూరిబాబు, కందుల బాబ్జి, రేఖ బుల్లి రాజు, యర్రంశెట్టి బాబ్జి, బుర్రి సత్తిబాబు, ముసిరెడ్డి నాగేశ్వరరావు, త మటం నాగేశ్వరరావు, అధిక సంఖ్యలో టిడిపి నాయకులు, నీటి సంఘాల అధ్యక్షులు, పాల్గొన్నారు







## కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు షర్మిల రెడ్డికి జన్మదిన వేడుకలు

### కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్న కాంగ్రెస్ నాయకులు



ప్రజాభూమి మార్కాపురం

మార్కాపురం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు వైఎస్ షర్మిల రెడ్డి 51 వ జన్మదిన వేడుకలు ఈరోజు పట్నంలోని గడియారం స్తంభం సెంటర్లో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మార్కాపురం నియోజకవర్గ సమన్వయకర్త షేక్ సైదా సూచన మేరకు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు షేక్ రెహనా మాట్లాడుతూ షర్మిలారెడ్డి పిసిసి అధ్యక్షులు అయిన తర్వాత కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో బలం పుంజుకుందని రాష్ట్రం వైసీపీ టీడీపీ జనసేన పార్టీ లు మూడు మోడీ తొత్తులని రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ షర్మిలమ్మ నాయక త్వం లో ప్రతిపక్ష పాత్ర పోషిస్తుంది ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో షేక్ సుభాని, అబ్దుల్ కపూర్, సయ్యద్ సమీమాన్, సయ్యద్ సుల్తాన్ తదితరులు పాల్గొన్నారు.

## ఛత్రపతి శివాజీ పోరాట స్ఫూర్తిని కొనసాగిద్దాం.హిందూధర్మాన్ని కాపాడుకుందాం

### బిజెపి రాష్ట్ర నాయకుడు ఏలూరు రామచంద్రారెడ్డి

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం .శ్రీశైలం మహాపుణ్యక్షేత్రంలో ఛత్రపతి శివాజీ మహారాజ్ స్ఫూర్తి కేంద్రాన్ని బీజేపీ రాష్ట్ర నాయకుడు డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి సందర్శించారు. ఈ సందర్బంగా డాక్టర్ ఏలూరి మాట్లాడుతూ.. ఛత్రపతి శివాజీ మహారాజ్ అద్భుత యోధుడు, ధైర్యానికి , పరాక్రమానికి ప్రతీక.. జీవితాంతం ధర్మానికి అంకితమై మరాఠా సామ్రాజ్య స్థాపనతో హిందూ స్వరాజ్యానికి బాటలు వేశారని అన్నారు. 17 ఏళ్ల చిరుప్రాయంలోనే యుద్ధం చేసి కోటలను గెలుస్తూ.. మొగలుల సమరాజ్యాన్ని ఎదిరించి వారి దురాగతాలకు చరమగీతం పాడారని గుర్తుచేశారు. ఛత్రపతి శివాజీ గారు ధర్మానికి అంకితమై మధ్యయుగంలో హిందూ మతధర్మాన్ని పరిరక్షించారని అంతటి వీరుడి స్ఫూర్తి కేంద్రాన్ని పలుమార్లు సందర్శించానన్నారు. 1677లో దక్షిణ భారత యాత్రలో భాగంగా శ్రీశైలానికి విచ్చేసిన చత్రపతి శివాజీ మహారాజ్ శ్రీశైలంలో ధ్యానం చేశారని.. శివాజీ మహారాజ్ భక్తి, ధ్యానానికి మెచ్చి భ్రమరాంబ దేవి ఖడ్గం అందజేసిన విషయాన్ని నొక్కి చెప్పారు. ప్రతి హిందువు కూడా ఈ స్ఫూర్తి కేంద్రాన్ని సందర్శించి ఛత్రపతి శివాజీ మహారాజ్ యొక్క వీరత్వాన్ని ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. అలాగే ఈ శివాజీ స్ఫూర్తి కేంద్రం గిరిజన ప్రాంతాల అభివృద్ధి కోసం, జాతి, మత స్ఫూర్తికి దోహదపడుతూ, శివాజీ మహారాజ్ ధైర్య స్ఫూర్తిని స్మరించుకునేలా ప్రోత్సాహిస్తుందని కొనియాడారు. కాగా ఛత్రపతి శివాజీ గొప్పతనాన్ని గురించి తెలియజేసినందుకు ప్రత్యేకంగా శివాజీ స్ఫూర్తి కేంద్రం ఆర్గనైజేషన్ సెక్రెటరీ శ్రీ. సోమయాజులు నాగేశ్వర రావు కు ఆయన కృతజ్ఞతలు తెలిపారు, అలాగే పిఆర్ఓ శ్రీ. వంశీకృష్ణ కు కూడా డాక్టర్ ఏలూరి దన్యవాదాలు తెలిపారు.

## పదవులు అనుభవించి, కష్ట సమయంలో దూరంగా ఉండటమా

### వైసిపి మైనార్టీ నేత సయ్యద్ గౌస్ మోహిద్దీన్ వెల్లడి

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు పదవులు అనుభవించిన నేతలు కష్ట సమయంలో ఉన్న పార్టీని ఆదుకోవాల్సింది పోయి పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉండి పార్టీకి మరింత నష్టం చేకూర్చుతున్నారని వైసీపీ మైనార్టీ రాష్ట్ర కార్యదర్శి సయ్యద్ గౌస్ మోహిద్దీన్ ఆవేదన వ్యక్తం చేశారు. పదవులు అనుభవించిన నేతలపైనే పార్టీని ఆదుకోవాల్సిన బాధ్యత మరింత ఎక్కువగా ఉంటుందని ఆయన గుర్తు చేశారు. పార్టీ అధికారంలో ఉన్నా లేకున్నా కష్టపడి పనిచేసే వారే అసలైన నాయకులని ఆయన పేర్కొన్నారు. తాను వ్యక్తిగతంగా ఏ ఒక్కరిని ఉద్దేశించి ఈ వ్యాఖ్యలు చేయడం లేదని ఆయన గుర్తు చేశారు. కేవలం పార్టీ యొక్క ప్రయోజనాల కోసమే ఈ వ్యాఖ్యలు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. తన ఈ వ్యాఖ్యలు ఎవరినైనా ఇబ్బంది కలిగించి ఉంటే తనను మన్నించి కేవలం పార్టీ కోసం పని చేయడం గురించి ఆలోచించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఇకనుండి వైసిపి అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డిఆదేశించిన కార్యక్రమాలకు భారీ సంఖ్యలో నాయకులు కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## పొలంపిలుస్తుంది కార్యక్రమంలో భాగంగా మిరప, కంది పంటలను సందర్శించిన ఏ.ఓ దేవిరెడ్డి శ్రీనివాసులు

ప్రజాభూమి మార్కాపురం

మార్కాపురం మండలంలోని గోగులదిన్నె, రాయవరం గ్రామాల యందు ఏ.ఓ దేవిరెడ్డి శ్రీనివాసులు గారి అధ్యక్షతన పొలంపిలుస్తుంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా గోగులదిన్నె గ్రామంలో మిరప పంటను, రాయవరం గ్రామంలో కంది పంటను రైతులతో కలిసి సందర్శించడం జరిగింది. మిరపలో వచ్చే తెగుళ్ళు, పురుగుల గురించి వాటి నివారణ గురించి, కందిలో మారుకా మచ్చల పురుగు దాని నివారణ గురించి తెలియజేసారు. తదుపరి గోగులదిన్నె, రాయవరం గ్రామాల యందు గ్రామసభ నిర్వహించి రబీలో సాగుచేసిన పంటలను ఈ-పంట లో నమోదు చేపించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గోగులదిన్నె, రాయవరం వీ.ఏ.ఏ లు శివకుమార్, వెంకటేశ్వర్లు మరియు ఆ గ్రామల రైతులు పాల్గొన్నారు.



## విజన్ పోలీస్ డిపార్మెంట్ వారికి డ్రోన్ బహుకరించిన కందుల ఓబుల రెడ్డి హాస్పిటల్ అధినేత

ప్రజాభూమి మార్కాపురం




మార్కాపురం కందుల ఓబుల రెడ్డి హాస్పిటల్ అధినేత డా కందుల గౌతమ్ నాగి రెడ్డి సుమారు 2 లక్షల ఖరీదు చేసే అత్యాధునిక డీజే ఐ . ఏ ఆర్ 3%ం%డ్రోన్ పరికరాన్ని ఆంధ్రరాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబు విజన్ స్ఫూర్తితో , నవ్యఆంధ్ర కోసం విన్నూతనమైన ఆలోచనసరళితో ప్రేరేపణపొంది, మన ప్రకాశం జిల్లా ఎస్.పి (సూపరిం టెండెంట్ అఫ్ పోలీస్ )శ్రీఏ.ర్ దామోదర్ నాయకత్వంలో వారిమార్గదర్శత్వంలో ఎస్ .పి కార్యాల యము నందు జిల్లా పోలీస్ డిపార్మెంట్ వారి జిల్లా క్రైమ్ సదస్సులో భాగంగా ప్రత్యేకంగా జిల్లా పోలీస్ యంత్రాంగం అందరి సమక్షంలో మార్కాపూర్ సర్కిల్ డి.ఎస్ .పి నాగరాజు , సీ.ఐ సుబ్బా రావు సర్కిల్ ఇన్స్పెక్టర్లు , ఎస్.ఐ లు పాల్గొన్నారు డిజెఐ ఏ ఐ ఆర్. 3 s డ్రోన్ బహుకరించడం జరిగింది . ఎస్.పి శ్రీ ఏ.ర్ దామోదర్ అత్యాధునిక. ఈడ్రోన్. వల్లచాల. ఉపయోగాలుం టాయని. తెలియ జేసారు. దీంట్లో కెమెరా అనుసంధానమైన రికార్డింగ్ సౌకర్యం ఈదురుగాలు తట్టుకుని ,వర్షంలో కూడా చాల ఎత్తుకు ఎగరగలిగే సామర్థ్యం , కిలోమీటర్లదూరం ప్రయా ణించగలిగే బాటరీ సామర్థ్యం ఉన్నాయని తెలిపారు .అత్యాధునిక ఈ డ్రోన్ వల్ల ట్రాఫిక్ వ్యవస్థ సరళీకృతం చేయడం , ట్రాఫిక్ జామ్ కంట్రోల్ చేయటంలో , పోలీస్ బందోబస్తు ఏర్పాటులో సమస్యలను అధిగమించడం. విగ్రహాల ఊరిగింపుల్లో ఎంతో ఉపయోగమని దొంగత నాలను. అరికట్టడంలో ఆకతాయిలను నిలువరిం చడంలో పొలాల్లో నిషేధిత ప్రాంతాల్లో తాగుబోతులను అరికట్టడంలో , కాలేజి పిల్లలు తప్పుడు దారిలో ప్రయాణించడంలో అరి కట్టడం , డ్రగ్స్ , గంజాయి కంట్రోల్ చేయడంలో , కొండల్లో గుట్టలో మద్యం సేవించడం , అసాంఘికార కార్యక్రమాలు, గంజాయి సేవిం చడం యాంటీ సోషల్ ఆక్టివిటీస్ అరికట్టడంలోచాల ఉపయోగ పడుతుందని తెలియజేసారు సీ.ఐ సుబ్బా రావు గమాట్లాడుతూ క్రైమ్ రేట్.కంట్రోల్చే యడం.లోపట్టణాల్లో పల్లెటూర్లలో. కూడాడ్రోన్వాడతామని డ్రోన్ వాడకంలో పోలీస్ వారందరూ నిష్ణాతులుగా ట్రైనింగ్ పొందారని తెలియజేసారు . ఈ సంధర్భంగా కందుల గౌతమ్ నాగి రెడ్డి మాట్లాడుతూ సమాజసేవా కార్యక్రమాల్లో మా కుటుంబం ఎల్లప్పుడూ ముందుంటుందని , గతంలో పోలీస్ డిపార్మెంట్ వారి సహకారంతో మార్కాపూర్ డివిజన్ లో 500 మందికి ఉచితంగా గ్రహణ మొర్రి ఆపరేషన్లు చేశామని గుర్తు చేసుకున్నారు . ఎస్ .పి దామోదర్మాట్లాడుతూ .భవిష్యత్తులో మార్కాపురం పట్టణంలో 5K, 10ఖ% రన్ నిర్వహిస్తామని డ్రగ్స్ రహిత సమాజం డ్రగ్స్ మరియు గంజాయి వాడకం వల్ల అనర్థాలు , సైబర్ నేరాలపై అవగాహనా సదస్సు నిర్వహిస్తామని తెలియజేసారు ఈ సందర్భంగా ఎస్ .పి దామోదర్ అడిషనల్ ఎస్ .పి నాగేశ్వర్ రావు మార్కాపూర్ డి.ఎస్ .పి నాగరాజు సీఐ సుబ్బా రావు డా . కందుల గౌత నాగి రెడ్డిని ప్రత్యేకంగా అభినందించి ధన్యవాదములు తెలియజేసారు .

## గ్రామీణ ప్రాంత విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడమే లక్ష్యం

**-పాఠశాల ఫౌండర్స్ డే వేడుకల్లో విద్యాసంస్థల డైరెక్టర్, ప్రముఖ వ్యాపార వేత్త నిఖిల్ గోవింద్ రామ మూర్తి**

ప్రజాభూమి, హిందూపురంటౌన్




గ్రామీణ ప్రాంత విద్యార్థులకు సైతం నాణ్యమైన విద్యను అందించడమే లక్ష్యంగా ఎల్.ఆర్.జి. విద్యాసంస్థలను స్థాపించినట్లు విద్యా సంస్థల డైరెక్టర్, ప్రముఖ వ్యాపార వేత్త నిఖిల్ గోవింద్ రామ మూర్తి పేర్కొన్నారు. హిందూపురం రూరల్ మండలం కిరికెర వద్ద ఉన్న ఎల్.ఆర్.జి. విద్యా సంస్థల్లో మంగళవారం ఫౌండర్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. తొలుత ముఖ్య అతిథులు ఎన్.సి.సి .విద్యార్థులతో గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం నూతనంగా నిర్మాణం చేసిన ఆడిటోరియంను ప్రారంభిం చారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి పాఠశాల హెచ్ఎం ప్రసాద్ అధ్యక్షత వహించారు. ముఖ్య అధితులుగా పాఠశాల డైరెక్టర్ నిఖిల్ గోవింద్ రామమూర్తి, వ్యాపార వేత్త సిద్ధారెడ్డి, విద్యాసంస్థల కార్యదర్శి బాలసుందరంలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ, నైతిక విలువలతో కూడిన విద్య విద్యార్థుల భవిష్యత్తును బంగారు మయం చేస్తుందన్నారు. ప్రతి విద్యార్థి క్రమశిక్షణతో విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలను అధిరోహించి పాఠశాల పేరును నలు దిశలా చాటడంతో పాటు పాఠశాల కీర్తి ప్రతిష్టలు చాటాలన్నారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలన్న సంకల్పంతో ఎల్.ఆర్.జి.విద్యాసంస్థలను స్థాపించడం జరిగిందన్నారు. అయితే గ్రామీణ ప్రాంత విద్యార్థులతో పాటు పట్టణ విద్యార్థులు సైతం ఎంతో మందికి నాణ్యమైన విద్యను అందించడం జరుగుతోందన్నారు. ఈ విద్యాసంస్థల్లో చదివిన ఎంతో మంది విద్యార్థులు నేడు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని తెలిపారు. విద్యతోనే విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు వుంటుందని, ప్రతి విద్యార్థి క్రమశిక్షణ, పట్టుదలతో చదివి పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని, విద్యార్థులకు ఏలాంటి సౌకర్యాలు కావాలన్న తాము కల్పిస్తామన్నారు. పాఠశాల కార్యదర్శి బాలసుందరం మాట్లాడుతూ, విద్యార్థులకు క్రమశిక్షణతో కూడిన విద్యను అందించడంతో పాటు సామాజిక సేవలో సైతం వారిని భాగ్యస్వాములు చేసి సమాజాభివృద్ధికి సైతం ఉపయోగపడే విధంగా మా విద్యార్థులను తీర్చిదిద్దుతన్నా మన్నారు. పాఠశాలలో ఎక్కడాలేని విధంగా విద్యార్థుల కోసం యోగా, వ్యాయామ, గేమ్స్, స్పోర్ట్స్ తో పాటు ఎన్.సి.సి. ఏర్పాటు చేసి విద్యార్థులను తీర్చిదిద్దుతున్నామన్నారు. అనంతరం విద్య తో పాటు వివిధ రంగాల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు సర్టిఫికెట్లతో పాటు మెమొంటోలు, మెరిట్ స్కాలర్ షిప్ లు, వివిధ క్రీడల్లో రాణించిన వారికి మెమొంటో, సర్టిఫికెట్లను అందించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల ఎఓ సంజీవ రెడ్డి, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ వెంకట్రా మిరెడ్డి, పబ్లిక్ స్కూల్ హెచ్ఎం భారతీ, ఎహెచ్ఎం సుధ, ఉపాధ్యాయులు విజయ్, హరినాథ్ తో పాటు ఉపా ధ్యాయులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.




## జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు

ప్రజాభూమి మార్కాపురం




మార్కాపురం. ప్రకాశం జిల్లా కార్యాలయంలో సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా డిసిసి అధ్యక్షులు షేక్ సైదా, పీసీసీ ఉపాధ్యక్షులు శ్రీపతి ప్రకాశం, పీసీసీ జనరల్ సెక్రటరీ ఈదా సుధాకర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో క్రిస్మస్ సందేశాన్ని పాస్టర్ శ్రీరామ క్రిస్టోఫర్ అందించారు.

ఈ సందర్భంగా షేక్ సైదా మాట్లాడుతూ:క్రీస్తు జీవితం ఆదర్శప్రాయం అని అన్నారు, ప్రజల క్షేమం కోసం ఆయన సిలువ మీద చేసిన భలియాగం ఎంతో బాధ కలిగించే అంశం అని అన్నారు. ప్రభువు మార్గంలోనే అందరూ ఇతరుల కోసం జీవిస్తే దేశం సస్యశ్యామలం అవుతుంది" అన్నారుశ్రీపతి ప్రకాశం మాట్లాడుతూ " క్రీస్తు నేర్పిన ప్రేమ, క్షమించే గుణం కలిగిన నాయకులు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ మరియు ప్రియాంక గాంధీ అని అన్నారు. అతి కిరాతకంగా ఇందిరా గాంధీనీ, రాజీవ్ గాంధీ నీ చంపిన వారిని కూడా క్షమించరాని గుర్తు చేశారు. క్రీస్తు నేర్పిన ప్రేమ, దయ, కరుణ వంటి గుణాలు కలిగిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. రాహుల్ గాంధీ గారు కూడా ఇవే గుణాలు దేశమంతటా వ్యాప్తి చెందాలి అని, బిజెపి హింసాకాండకు వ్యతిరేకంగా పోరాటం చేస్తున్నారు అని అన్నారు. ఈదా సుధాకర్ రెడ్డి మాట్లాడుతూక్రీస్తు తన జీవితం ద్వారా ఏ విధంగా అయితే ప్రపంచ శాంతి కలగాలని కోరుకున్నారో, అదే విధంగా ప్రపంచ శాంతి కోసం కాంగ్రెస్ పోరాటం చేస్తుంది అని అన్నారు. క్రైస్తవ్యం ప్రపంచ శాంతి నెలకొల్పడానికి మంచి మార్గము అని అన్నారు. పాలపర్తి విజేష్ రాజ్, కో-ఆర్డినేటర్, సంతనూతలపాడు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ మాట్లాడుతూ " క్రీస్తు బోధన ద్వారా ప్రేరేప్రితం అయిన అనేక మంది మిషనరీస్ వివిధ దేశాల నుండి భారత దేశానికి వచ్చి బడుగు, బలహీన వర్గాల వారికి విద్యా, ఆరోగ్య సేవలు అందించారు అని, వారి సేవలు మరియు క్రీస్తు జీవితం అందరికీ స్ఫూర్తి" అని అన్నారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర అసంఘటిత కార్మికులు మరియు ఉద్యోగుల కాంగ్రెస్ ఛైర్మన్ కైపు వెంకట కృష్ణా రెడ్డి, %చీూఖ×% రాష్ట్ర ఉపాధ్యక్షులు చందు నాయక్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కృష్ణయ్య, ఉద్దండి మల్లికార్జున, ఉంగరాల శ్రీను, విజయేంద్ర బహుజన, మన్నం ప్రసన్న రాజు, తెలగతోటి బుజ్జి, బొడ్డు సతీష్, దాసరి రవి సుధీర్, రాజశేఖర్, పైనం మధు, రసూల్, గోరంట్ల కోటేశ్వరరావు, రమేష్ గిడియోన్, వేణు, యాకోబు పాల్గొన్నారు.

## పేదలకు.సొంతఇంటికల.నెరవేస్తాం.శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురంలోని ఇందిరమ్మ కాలనీ ఫేస్-2 లో నిలిచిపోయిన గృహాల పునరుద్ధరణకు మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి శ్రీకారం చుట్టారు. మంగళవారం కాలనీలోని లబ్ధిదారుల ఎమ్మెల్యే సమావేశమయ్యారు. త్వరలో కాలనీలో అన్ని మౌలిక వసతులు కల్పన కోసం 40 కోట్లు నిధులు మంజూరు కాబోతున్నాయన్నారు. గతంలో ఉన్న గృహాల స్కీం ను రద్దు చేసి కొత్త స్కీంలో గృహాలు నిర్మించుకునేలా చేస్తామన్నారు. దీని కోసం అప్పట్లో తీసుకున్న మొదటి దశ నిర్మాణ బిల్లు నగదును చెక్కిస్తే కొత్తం స్కీం లో చేరొచ్చన్నారు. సొంతింటి కలను నెరవేర్చడమే లక్ష్యంగా తెదేపా ప్రభుత్వం పనిచేస్తుందని ఈ సందర్భంగా నారాయణ రెడ్డి గారు తెలిపారు. రాబోయే రోజుల్లో మార్కాపురం జిల్లా అయితే ఈ కాలనీ రూపు రేఖలే మారుతాయి అన్నారు. గత ఐదేళ్లు వైకాపా ప్రభుత్వం ప్రజలను మభ్యపెట్టి మోసం చేసిందన్నారు. వెలిగొండ ప్రాజెక్టు పై పూటకో అబద్ధపు మాటలు చెప్పి కాలం వెల్లబుచ్చారన్నారు. ఇటీవల కూడా జరిగిన సమావేశంలో ప్రాజెక్టు పూర్తి అయిందని వైకాపా అధినేత జగన్ రెడ్డి ప్రగల్భాలు పలుకుతున్నారని ఎద్దేవా చేశారు. పునరావాస కాలనీలకు డబ్బులు చెల్లించని నువ్వు ప్రాజెక్ట్ పూర్తి చేశామని ఎలా చెబుతున్నావని విమర్శించారు.

## ఫుట్ పాత్ పై చలికి వణుకుతున్న వాళ్లకి వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేసిన ఉద్యోగుల సంక్షేమ సంఘం

ప్రజా భూమి ప్రతినిధి పిఠాపురం

కాకినాడ జిల్లా పిఠాపురం : పిఠాపురం నియోజకవర్గ ఉద్యోగుల సంక్షేమ సంఘం గత వారం రోజులుగా పెరిగిన చలిగాలుల ప్రభావం వల్ల అల్లాడిపోతున్న యాచకులకు రోడ్లమీరుపక్కల నిద్రిస్తున్న అభాగ్యులకు దుప్పట్లు పంచి వారి మానవత్వాన్ని చాటుకున్నారు. పిఠాపురం నియోజకవర్గం మా బాధ్యత అను నినాదంతో పీసేవ బృందం సుమారు 30 మందితో వందకు పైగా దుప్పట్లను తీసుకువెళ్లి అర్ధరాత్రి 11 గంటల తర్వాత వారికి అందజేశారు. పిఠాపురం నియోజకవర్గంలో పరిధిలో ఎవరికి ఏ కష్టం వచ్చినా స్పందించడానికి తాము ముందు ఉంటామని సంకేతాలు అందజేశారు. ఈ నియోజకవర్గ స్థానిక ఉద్యోగులకు పలు శాఖాపరమైన ఏ సమస్య వచ్చినా వాటిని పాలకులు మరియు అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించడంలో విజయవంతంగా ముందుకు సాగుతుందని, ఇప్పుడు పే బ్యాక్ టు ద సొసైటీ అనే నినాదంతో పిఠాపురం నియోజకవర్గ పరిధిలో ఎవరికి ఏ కష్టం వచ్చినా స్పందించడంలో మేము ముందు ఉంటామని తెలియజేశారు. పిఠాపురం నియోజకవర్గంలో మొదటిగా ఈ కార్యక్రమాన్ని పిఠాపురం పట్టణంలో ఎక్కువ మంది లబ్ధిదారులు ఉన్న కారణం చేత ప్రారంభించామని మరియు పిఠాపురం మండలంలోని ఇతర గ్రామాలు అయిన గొల్లప్రోలు మరియు ఉప్పాడ మండలాలకు విస్తరిస్తామని ఫౌండర్ ప్రెసిడెంట్ చామంతి నాగేశ్వరరావు తెలిపారు. పలువురు ప్రముఖులు వీరు చేసిన కార్యక్రమాన్ని అభినందించారు.



ప్రజాభూమి


## సమిష్టి కృషితోనే గ్రామాల అభివృద్ధి ఎంపీడీవో రమణారెడ్డి

ప్రజాభూమి పోరుమామిళ్ల:




అధికారులు ప్రజాప్రతిని సమిష్టిగా ప్రభుత్వ అంశాలను అమలుపరిస్తే గ్రామాల్లో సుస్థిర అభివృద్ధి సాధ్యమవుతుందని ఎంపీడీవో రమణారెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మండల అభివృద్ధి కార్యాలయం పరిధిలోని స్త్రీ శక్తి భవనంలో గ్రామాలలో ఎల్ ఎస్ డి జి సుస్థిరాభివృద్ధి లక్ష్యాల సాధనపై సర్పంచులు, మండల స్థాయి అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బందికి రెండు రోజుల శిక్షణ కార్యక్రమం ప్రారంభమైంది. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ ప్రజా ప్రతినిధులు , అధికారులు ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను సాధించడంపై దృష్టి పెట్టాలన్నారు. ఐక్యరాజ్యసమితి అభివృద్ధి కోసం నిర్దేశించిన లక్ష్యాలను చేరెందుకు కృషి చేయాలన్నారు. పారిశుద్ధ్యం, తాగునీరు, మహిళా సాధికారత, చిన్నారుల భద్రత, నీటి వనరులను కాపాడటం వంటి వాటిని ఆర్డబ్ల్యూఎస్ ఏఈ ఓబన్న, కార్యదర్శులు ఓబులేష్, హరికృష్ణ, సిడిపిఓ లక్ష్మీదేవి వివరించారు. కార్యక్రమంలో సర్పంచులు చిత్త రవి ప్రకాష్ రెడ్డి, యనమల సుధాకర్, కల్లూరు రమణారెడ్డి, ఎంఈఓ బాల అంకిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి అర్జీదారుని సమస్యను పరిష్కరిస్తాం: డిప్యూటీ కలెక్టర్ వెంకటేష్

ప్రజా భూమి ఒంటిమిట్ట:




ప్రతి అర్జీదారుని సమస్యను పరిష్కరిస్తామని డిప్యూటీ కలెక్టర్ వెంకటేష్ తెలిపారు. మండలంలోని పొన్నవోలు కొత్తపల్లి గ్రామం జిల్లా పరిషత్ హై స్కూల్ లో మంగళవారం రెవెన్యూ సదస్సు జరిగింది. ఈ సందర్బంగా భూ సమస్యలు పరిష్కరించాలని పలువురు రైతులు అర్జీలను సమర్పించారు. సర్వేనెంబర్ 48/2 విస్తీర్ణం 0.35 పెంట్లు పట్టా భూమిలో 8 సెంటు భూ అక్రమణ చేశారని తన పొలాన్ని సర్వే చేసి అన్యాక్రాంతం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని మహిళ రైతు సామ్రాజ్య లక్ష్మి ఫిర్యాదు చేశారు. ఈ సందర్బంగా డిప్యూటీ కలెక్టర్ వెంకటేష్ మాట్లాడుతూ రైతుల ఫిర్యాదు చేసిన ప్రతి అర్జీని పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి తాహసిల్దార్ మాధవి లత, రెవెన్యూ ఇన్స్పెక్టర్ ప్రసాద్, సర్వేయర్, సుదర్శన్, వీఆర్వో గంగన్న, వీఆర్ఏలు, రైతులు పాల్గొన్నారు

## ప్లాస్టిక్ ను నివారిద్దాం - వాతావరణ కాలుష్యాన్ని పరిరక్షిద్దాం

### దుకాణాలలో మున్సిపల్ అధికారులు దాడులు

ప్రజాభూమి, పులివెందుల



పులివెందుల పట్టణంలోని పలుదుకాణాలలో, హొటల్లో శానిటరీ ఇన్స్పెక్టర్ రాఘవేంద్ర, సచివా లయ ఉద్యోగులతో కలసి మంగళవారం ప్లాస్టిక్ కవర్ల పై దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని పలు దుకాణాలలో దాడులు నిర్వ హించి వారు అమ్ముతున్న ప్లాస్టిక్ కవర్లను పట్టు కొని సీజ్ చేసి వారికి జరిమానా విదించినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపల్ కమిషనర్ రాముడు ఆదేశాల ప్రకారం ఈ దాడులు నిర్వహించినట్టు తెలిపారు. ప్లాస్టిక్ కవర్లు వాడడం వల్ల ప్రజలు అనేక రోగాల బారిన పడుతున్నారని, వాతావ రణ కాలుష్యాన్ని నివారించేందుకు ఈ దాడులు నిర్వ హించినట్లు తెలిపారు. ప్లాస్టిక్ రహిత పులివెందుల గా తీర్చిదిద్దడమే మున్సిపాలిటీ లక్ష్యమన్నారు. పట్టణంలోని దుకాణదారులు, తోపుడు బండ్ల వ్యాపారస్తులు ప్లాస్టిక్ కవర్లు నిషేధించి మున్సిపా లిటీకి సహకరించాలని, ప్రతి ఒక్కరూ ప్లాస్టిక్ ప్రత్యామ్నాయంగా ఉండే సంచులనే ఉపయోగిం చాలన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

ప్రజాభూమి, పులివెందుల

పట్టణంలోని కొన్ని ప్రాంతాలలో నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలగనుందని విద్యుత్ జేఈ రమేష్ ఒక ప్రకటనలో తెలియజేశారు. బుధవారం పులివెందుల పట్టణంలోని పాత గవ ర్నమెంట్ హాస్పిటల్ సబ్ స్టేషన్ పరిధి లో 11 కెవి ఫైర్ స్టేషన్ ఫీడర్ క్రింద చెట్లు తొలగించే కార్యక్రమం ఉన్నందువలన పుల్లారెడ్డి హాస్పిటల్, ముద్దనూరు రోడ్డు, నగరిగుట్ట చిన్నన్న రూములు, చెన్నారెడ్డి కాలనీ, ఫైర్ స్టేషన్ ఏరియాలలో ఉదయం 9 గంట లనుండి 12 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలగనుందని కావున వినియోగ దారులు సహకరించాలని ఆయన కోరారు.

## రైతుల భూ సమస్యల పరిష్కారానికి గ్రామసభలు

ప్రజాభూమి పులివెందుల టౌన్



గ్రామాల్లో నెలకొన్న భూముల సమస్యలను పరిష్కారానికే ప్రభుత్వం రెవెన్యూ సదస్సులనునిర్వహిస్తుందని తహసీల్దార్ బి.రామచంద్రుడు అన్నారు. మంగళవారంతొండూరు మండలంలోని బూచుపల్లి రైతు భరోసా కేంద్రంలో రెవెన్యూ సదస్సునిర్వహించారు. భూముల కొలతలు పట్టాదారు పాసు పుస్తకాలు, ఆన్లైన్ లో భూములు ఎక్కించుట, భూసర్వేలు తదితర వాటిపై అర్జీలను రైతులు అందజేశారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ రైతులు ఇచ్చిన అర్జీలను ఆన్లైన్లో ఎక్కించి త్వరితగతిన సమస్యలను పరిష్కరిస్తామన్నారు. కార్యక్రమంలో రీసర్వే డిటీ ఇ రాజేశ్వరి, డిప్యూటీ తహసీల్దార్ రామకృష్ణ రెడ్డిమండల సర్వే రాఘవేంద్ర , ఏసోబు విఆర్ఓ నాగరాజు రైతులు రెవెన్యూసిబ్బంది పాల్గొన్నారు.

## ఎంపీడీవో లోకేష్ కు గ్రామ సమస్యలపై వినతి

ప్రజాభూమి, పులివెందుల(తొండూరు)




తొండూరు గ్రామం ఎస్సీ కాలనీలో సైడు కాలువలు లేక కాలనీవాసులు ఇబ్బంది పడుతున్నారని తరచుగా వర్షాలు సంభవించినప్పుడు ఇండ్లలోకి వర్షపు నీరు చేరుతుందని మాజీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మెంబర్ , స్టూడెంట్ ప్రొటెక్షన్ ఫోర్స్ రాష్ట్ర అధ్యక్షులు పైడిపల్లి కిషోర్ మంగళ వారం ఎంపీడీవో లోకేష్ కు వినతి పత్రాన్ని అంద జేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక ఇంటి వద్ద ఇంటి సామాగ్రిని కడుగు సందర్భం లో ఒక ఇంటి నుండి మరొక ఇంటి దగ్గరికి నీరు వెళ్తుంది అని మహిళలు తరచుగా గొడవ పడుతూ ఉన్నారని మాకు డ్రైనేజీ నీ ఏర్పాటు చేస్తే బాగుం టుందని మహిళలు కోరుకుంటున్నారని ఆయన అన్నారు. గత ప్రభుత్వంలో కొద్ది వరకు నిధులు వచ్చినప్పటికీ కూడా అది కొరతగానే ఉందని ఈ ప్రభుత్వంలోనైనా ఎస్సీ కాలనీ వాసులకు కాలువ లు వేసి వేయించి ప్రజల యొక్క అభిమానాన్ని పొందే విధంగా ముందుకు వెళ్లాలని ఎంపీడీవో ను కోరడమైనది ఆయన తెలిపారు. ఇందుకు ఎంపీడీ వో స్పందిస్తూ పరిష్కరించే దిశగా ముందుకు వెళ్తానని త్వరలో అక్కడికి వచ్చి పరిశీలిస్తానని హామీ ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో తొండూరు మెకానిక్ భాష తదితరులు పాల్గొన్నా రు.


## వైయస్సార్ ఆశయాలను నెరవేర్చేది వైఎస్ షర్మిలానే

**వృద్ధాశ్రమంలో వైయస్ షర్మిల 51 వ జన్మదిన వేడుకలు**

**కేక్ కట్ చేసిన పులివెందుల నియోజకవర్గ ఇన్చార్జ్ , పులివెందుల మండల అధ్యక్షుడు**

ప్రజాభూమి, పులివెందుల

పులివెందుల నియోజకవర్గం లింగాల మండలం ఇప్పట్ల గ్రామ సమీపంలో ఉన్న లీలావతి చారిట బుల్ ట్రస్ట్ వృద్ధాశ్రమంలో వైఎస్ షర్మిల 51 వ జన్మదిన వేడుకలను పులివెందుల నియోజకవర్గం ఇంచార్జ్ ధ్రువ కుమార్ రెడ్డి, పులివెందుల మండల అధ్యక్షుడు అనిల్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సంద ర్భంగా వైయస్ షర్మిల జన్మదిన కేకును వృద్ధాశ్ర మంలో వృద్ధుల మధ్యకి కట్ చేసి వారికి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఆశయాలను నెరవేర్చే నాయకురాలు వైఎస్ షర్మిల అన్నారు. రాహుల్ గాంధీని ప్రధానిని చేయాలన్నదే దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి లక్ష్మన్నారు. రాహుల్ గాంధీని ప్రధానమంత్రి చేసేందుకు ఆయన బాటలోనే వైఎస్ షర్మిల నడుస్తుందన్నారు.



ఇందిరమ్మ రాజ్యం వైయస్ షర్మిల తోనే సాధ్యమన్నారు. అనంతం వృద్దులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు లింగాల మండల అధ్యక్షుడు శివ శంకర్ రెడ్డి, తొండూరు మండల అధ్యక్షుడు వినోద్ కుమార్ రెడ్డి, సాయి, విజయ్, శ్యామ్, శివ, తదితరులు పాల్గొన్నారు.

## స్థానికరణ సుస్థిరాభివృద్ధి పై ముగిసిన శిక్షణ కార్యక్రమం

ప్రజాభూమి ముద్దనూరు

స్థానికీకరణ సుస్థిరాభివృద్ధి లక్ష్యాలపై రెండు రోజుల శిక్షణా తరగతులు మండల ప్రజా పరిషత్ కార్యాలయము సభా భవనమునందు మంగళవారానికి ముగిసింది. మండల పరిషత్ అభివృద్ధికారి శ్రీ ఏ. ముకుంద రెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా మండల పరిషత్ అభివృద్ధి అధికారి గ్రామపంచాయతీ సుస్థిరాభివృద్ధి గురించి మాట్లాడుతూ అన్ని రంగాలలో గ్రామపంచాయతీ అభివృద్ధి చెందేందుకు అందరూ కష్టపడి పనిచేయాలని సచివాలయ సిబ్బందికి సూచించారు. ఈ శిక్షణ తరగతులను జమ్మలమడుగు డివిజనల్ పంచాయతీ అధికారి శ్రీమతి తిమ్మక్క గారు పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. తిమ్మక్క మాట్లాడుతూ గ్రామపంచాయతీలలో 15 రోజులకు ఒకసారి ట్యాంకులను శుభ్రం చేయవలెనని ఆ ట్యాంకుల మీద శుభ్రం చేసిన తేదీలను నమోదుచేయవలెనని, ప్రతిరోజు క్లోరినేషన్ చేయవలెనని తెలిపినారు. గ్రామపంచాయతీలో నిర్మించిన చెత్త నుంచి సంపద తయారీ కేంద్రంలోని వినియోగం లోకి తీసుకురావాలని తెలిపారు. ఈ సందర్భంగా శిక్షణ తరగతులను



పరిశీలించి డివిజనల్ పంచాయతీ అధికారి గారు సంతృప్తిని వ్యక్తపరిచారు. ఈ సమావేశంలో మండల విస్తరణ అధికారి కె. వీరభద్రుడు, హరీష్, అపర్ణాదేవి, గంగయ్య, ముద్దనూరు పంచాయతీ కార్యదర్శి డిఎల్. నరసింహులు, రిసోర్స్ పర్సన్ శ్రీ పుల్లారెడ్డి గారు మండల స్థాయి అధికారులు సచివాల సిబ్బంది పాల్గొన్నారు.

## కుక్కలు బెడదను నివారించిన స్కూల్ కమిటీ ప్రధానోపాధ్యాయుడు

### సంతోషంగా ఉందంటున్న విద్యార్థులు

ప్రజాభూమి పులివెందుల టౌన్

పులివెందుల మండలం నల్లపురెడ్డిపల్లి జడ్పీహెచ్ హైస్కూల్ లో మధ్యాహ్న భోజన సమయంలో కుక్కల బెడద ఎక్కువగా ఉందని, పిల్లలకు రోగాలు వ్యాపిస్తే బాధ్యులు ఎవరని, కుక్కల గురించి పట్టించుకునే నాధుడే కరవయ్యారని ఆంధ్రప్రభ దినపత్రికలో వార్త ప్రచురణ కావడంతో ఈ విషయంపై స్కూల్ కమిటీ సభ్యులు, ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు, స్పందించి విద్యార్థులు భోజనం చేసే టైంలో సిబ్బంది కర్రలు చేతులు పట్టుకొని అక్కడ కాపలాగా నిలిచారు. అంతేకాకుండా విద్యార్థులు భోజనం టైం లోప్రధానఉపాధ్యాయులు,ఉపాధ్యాయులు, పిల్లలు భోజనం చేస్తున్న చోటే ఉండి కుక్కలు రానివ్వకుండా చర్యలు చేపట్టారు. దీంతో విద్యార్థులు




ఆంధ్రప్రభ విలేకరికి, ప్రధానోపాధ్యాయునికి, స్కూల్ కమిటీ సభ్యులకు, ఉపాధ్యాయులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రధాన ఉపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థులు భోజనాలు చేసే టైంలో కుక్కలు రాకుండా అన్ని చర్యలు తీసుకున్నట్లు ఆయన తెలిపారు.

## నేటి నుండి పంట నమోదు కార్యక్రమం పంట నమోదు తో రైతుకు అనేక ప్రయోజనాలు

### అగ్రికల్చర్ అధికారి వెంకటకృష్ణారెడ్డి

ప్రజాభూమి ముద్దనూరు.

మండల పరదిలోనినల్లబల్లె రెవెన్యూ గ్రామాల్లో రభిలో సాగు చేసిన అన్ని పంటలను పంట నమోదు చేసుకోవాలి అని మండల వ్యవసాయ అధికారి మారెడ్డి.వెంకట క్రిష్ణారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నల్లబల్లె రైతు సేవా కేంద్రం పరిధిలో ఉన్న 5 రెవెన్యూ గ్రామాల రైతులు నల్లబల్లె, వేల్పుచర్ల, వి.రాఘవాపురం,చిన్న దూద్యాల, పెద్ద దుద్యాల, గ్రామాల్లో రభి లో పంటలు సాగు చేసిన ప్రతి రైతు తప్పనిసరిగా పంట నమోదు చేసుకోవాలి అని వ్యవసాయ అధికారి తెలిపారు.పంట నమోదు కార్యక్రమాన్ని పూర్తి చేయుటకు సిద్దవటం మండలం నుండి రైతు సేవా కేంద్రం సిబ్బందిని ఉన్నతాధికారులు డిప్యూట్ చేసి నియమించారు.కావున సిబ్బంది సేవలను ప్రతి రైతు సద్వినియోగం చేసుకుని పంట నమోదు పూర్తి చేసుకోవాలి అని రైతులకు సూచించారు.రైతులు పంట నమోదు చేసుకుంటేనే ప్రతి పథకం లబ్ది పొందుతారు.లేకపోతే ఏ పథకం వర్తించదు అని తెలిపారు. రేపటి నుండి సిబ్బంది క్షేత్ర స్థాయిలో రైతులకు అందుబాటులో ఉంటూ పంట నమోదు చేస్తారని,ప్రతి రైతు అందుబాటులో ఉండి డిప్యూట్ చేసిన సిబ్బందిని సంప్రదించి



పంట నమోదు ,ఈ కేవైసి పూర్తి చేసుకోవాలి అని కోరారు. వ రి న్ని వివరాలకు రైతు సేవా కేంద్ర సిబ్బందిని గాని ,మండల వ్యవసాయ అధికారిని కానీ సంప్రదించాలని తెలిపారు. రాజు గురువాయపల్లె గ్రామంలో నల్లబల్లె రైతు సేవా కేంద్ర పరిధిలో పంట సాగు చేసిన రైతు ల వివరాలు సేకరించి ఆన్లైన్ లో నమోదు చేసుకుని రేపటి నుండి పంట నమోదు చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతు సేవా కేంద్ర సిబ్బంది ప్రేమ్ కుమార్,వంశీ, సందీప్ , గ్రామ సర్వేయర్ సుదర్శన్,గ్రామ నౌకర్ శ్రీనివాస రెడ్డ్ లు మరియు గ్రామ రైతులు పాల్గొన్నారు.

## వైయస్ షర్మిల పుట్టినరోజు సందర్భంగారక్తదాన కార్యక్రమం

### రక్తదానం చేసిన వేలూరు శ్రీనివాస రెడ్డి

ప్రజాభూమి, పులివెందుల

ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు వైయస్ షర్మిల రెడ్డి జన్మదినం సందర్భంగా పులి వెందుల లో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మాజీ అధికార ప్రతినిధి వేలూరు శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం పులివెందుల లో విస్తృత సేవా కార్యక్రమాలు నిర్వహించారు. అందులో భాగంగా అంధుల ఆశ్రమం లో కేక్ కట్ చేసి పండ్లు పంపిణీ చేశారు. అనంతరం ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి లోని రక్తనిధి కేంద్రం లో వేలూరు శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు తిరుపాల్ రెడ్డి తో పాటు కార్యకర్తలు రక్తదానం చేశారు. ఈ సందర్భంగా రక్తనిధి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ దీపిక రెడ్డి మాట్లాడుతూ షర్మిల రెడ్డి పుట్టినరోజు సందర్భంగా రక్తదానం చేయడం అభినందనీయం అని ఈ సందర్భంగా రక్తదానం చేసిన నాయకులను, కార్యకర్తలను ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా వేలూరు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ



రక్తదానం ప్రాణదానం తో సమానమని సందర్భం ఏదైనా రక్తదానం చేయడం ఓ సామాజిక బాధ్యత గా యువత అలవరచుకోవాలన్నారు. ఈ కార్యక్ర మం లో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు సుబ్బరాయుడు, శివ,రక్తనిధి సిబ్బంది అన్నమ్మల్, మహమ్మద్ రఫీ, స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు తదితరులు పాల్గొన్నారు.

## సుస్థిర అభివృద్ధి లక్ష్యాలపై శిక్షణ కార్యక్రమం

ప్రజాభూమి, వేంపల్లె

సుస్థిర అభివృద్ధి లక్ష్యాలు అనే అంశముల మీద శిక్షణ కార్యక్రమం నిర్వహించినట్లు మండల పరిషత్ అభివృద్ధి అధికారి కుళాయమ్మ తెలిపారు. మంగళవారం వైఎస్ఆర్ సభాభవనం కార్యాలయంలో ఈ శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ శిక్షణా కార్యక్రమంలో గ్రామ సర్పంచులు, గ్రామ పంచాయతీ కార్యదర్శులకు మరియు సచివాలయ సిబ్బందికి శిక్షణా కార్యక్రమము నిర్వహించారు. ఈ శిక్షణా కార్యక్రమమునకు గౌరవనీయులు భార్గవి , ఏపిఎస్ఐఆర్డి అబ్జర్వర్ వారు గౌరవ అతిథి గా విచ్చేసి వారి విలువైన సూచనలు ఇచ్చారు. సుస్థిర అభివృద్ధి లక్ష్యాలు అంశముల మీద మండల పరిషత్ అభివృద్ధి అధికారి, ఐసిడిఎస్ సూపర్ వైసర్, వెలుగు ఏఈ



ఆర్డబ్ల్యూఎస్, పీఆర్ లు కలిసి వారు గ్రామ సర్పంచులకు, గ్రామ పంచాయతీ కార్యదర్శులకు మరియు సచివాలయ సిబ్బందికి శిక్షణ ఇచ్చినట్లు యంపీడీవో కుళాయమ్మ తెలిపారు.

## నేడు విద్యుత్ సరఫరా అంతరాయం

ప్రజాభూమి ,వేముల

నేడు వేములమండలంలోని పలు గ్రామాల్లో విద్యుత్ సరఫరా అంతరాయం ఉంటుందని మండలం ఏఈ, శ్రీనివాసులు తెలిపారు ,మబ్బు చింతలపల్లి, వేల్పుల రాచుకుంటపల్లి, భూమయ్యగారిపల్లి, సబ్ స్టేషన్లలో పరిధిలోని 33 కెవి మరమ్మతుల కారణంగా నేడు బుధవారం ఉదయం 9:30 గంటల నుంచి 11:30 వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడును కావున ఆ గ్రామ ప్రజలు రైతులు సహకరించవలసిందిగా కోరుచున్నాము

# ఎన్నికల క్లయిమ్స్ పై సూపర్ చెక్

## -క్షుణ్ణంగా పరిశీలించిన జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వీ.



ప్రజాభూమి, అనంతపురము

నగరంలోని 6వ రోడ్డు, ఆర్కే నగర్, ఎంజి కాలనీల్లో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వీ. ఎన్నికల క్లయిమ్స్ పై సూపర్ చెక్ కార్యక్రమాన్ని నిర్వహించారు. మంగళవారం ఎన్నికల్లో ఫామ్ 6, ఫామ్7, ఫామ్ 8 క్లయిమ్స్ కు సంబంధించి డిస్పోజ్ అయిన క్లయిమ్స్ లను జిల్లా కలెక్టర్ స్వయంగా సూపర్ చెక్ చేశారు. ఆయా క్లయిమ్స్ కింద అర్జీ పెట్టుకున్న వారి ఇంటి వద్దకు వెళ్లి బిఎల్ఓలు ఇంటి వద్దకు వచ్చారా? మీకు ఓటు ఎక్కడ కావాలి? తదితర వివరాలు ఆరా తీశారు. అర్జీ పెట్టుకున్న వారు ఇంటి వద్ద అందుబాటులో లేకపోతే వీడియో ఫోన్ కాల్ ద్వారా వారితో మాట్లాడి జిల్లా కలెక్టర్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఫామ్ 6 క్లయిమ్ కి సంబంధించి ఆర్కే నగర్ లో, ఫామ్ 7కు సంబంధించి 6వ రోడ్డులో, ఫామ్ 8 క్లయిమ్ కి సంబంధించి ఎంజి కాలనీలో ర్యాండమ్ గా జిల్లా కలెక్టర్ సూపర్ చెక్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ హరికుమార్, బిఎల్ఓలు పాల్గొన్నారు.

# ఆధార్ క్యాంపును సద్వినియోగం చేసుకోండి.

ప్రజా భూమి, లేపాక్షి:



మండల పరిధిలోని పులమతి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు సుబ్బారావు ఆధ్వర్యంలో నాలుగు రోజులపాటు నిర్వహిస్తున్న ఆధార్ క్యాంపును సద్వినియోగం చేసుకోవాలని ఆధార్ క్యాంప్ నిర్వాహకులు శ్రీనివాసులు తెలిపారు. ఈ క్యాంప్ 17వ తేదీ నుండి 20వ తేదీ వరకు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఆధార్ క్యాంప్లో నూతన ఆధార్ కార్డు, ఆధార్ అప్డేట్, ఫోన్ నెంబర్లు మార్పు, అడ్రస్ , పేరు మార్పు తదితర ఆధార్కు సంబంధించిన మార్పులను చేసుకోవచ్చు అన్నారు. ఉదయం 9 గంటల నుండి సాయంకాలం ఐదు గంటల వరకు ఆధార్ క్యాంప్ నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు.ఈ ప్రాంత వాసులు ఆధార్ క్యాంపు ను సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు శ్రీనివాస్ తెలిపారు.

# ఆధునిక వ్యవసాయ పద్ధతులతోనే అధిక దిగుబడును సాధ్యం.


ప్రజా భూమి, లేపాక్షి:



నేడు ఆధునిక వ్యవసాయ పద్ధతులతోనే పంటలలో అధిక దిగుబడులు సాధ్యమని మండల వ్యవసాయ అధికారి శ్రీలత పేర్కొన్నారు. మంగళవారం మండల పరిధిలోని ఓబులాపురం గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె ఆధునిక పద్ధతులను ఉపయోగించే విధానాన్ని ప్రయోగాత్మకంగా రైతులకు వివరించారు. రసాయనిక ఎరువులను తగ్గించి సేంద్రియ ఎరువులను అధిక మోతాదులో వాడితే పంటలు నాణ్యతతో పాటు దిగుబడి కూడా పెరుగుతుందన్నారు. ప్రస్తుతం పంటలను పలు రోగాలు ఆశిస్తున్నాయని వాటిని ఎప్పటికప్పుడు పరిశీలించి వాటి నివారణ విషయంలో కూడా సంబంధిత వ్యవసాయాధికారులను సంప్రదించాలని సూచించారు. అదేవిధంగా రబీ సీజన్లో పంటల బీమా చేయించుకోవాలని మండల వ్యవసాయ అధికారి శ్రీలత రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో హెచ్ ఓ మహేష్, ఏఈఓ పుష్పలత,, బి ఎస్ ఏ ముక్యాలప్ప, బిజెపి మండల కన్వీనర్ నరసింహమూర్తి తో పాటు పలువురు రైతులు పాల్గొన్నారు.

# బసవన్న పల్లి లో గడ్డివామి దగ్ధం. 50 వేలకు పైగా నష్టం.

ప్రజా భూమి, లేపాక్షి:



మండల పరిధిలోని బసవన్నపల్లి గ్రామంలో రైతు నారాయణ స్వామికి చెందిన గడ్డివామి మంగళవారం దగ్ధమైంది. దాదాపు 50 వేలకు పైగా నష్టం వాటిల్లినట్లు రైతు ఆందోళన వ్యక్తం చేశారు. గడ్డివామికి ఏ విధంగా మంటలు వ్యాపించాయో తనకు అర్థం కావడం లేదని రైతు ఆవేదన చెందారు. ఉన్న కాస్త గడ్డి మంటలకు ఆహుతి కావడంతో ప్రస్తుతం పశువులకు మేత ఏ విధంగా సమకూర్చుకోవాలో రైతు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వపరంగా తనకు ఆర్థిక సహకారం అందజేయాలని సంబంధిత రైతు అధికారులను కోరుతున్నారు. తాను పండించిన కొంత గడ్డి తో పాటు మరికొంత గడ్డిని కొనుగోలు చేయడం జరిగిందన్నారు. దాదాపు 50 వేల రూపాయలకు పైబడి నష్టం వాటిల్లినట్లు రైతు నారాయణస్వామి పేర్కొన్నారు.

# కేంద్ర ఆర్థిక మంత్రిని కలిసిన రాష్ట్ర ఆర్థిక మంత్రి

ప్రజాభూమి, అనంతపురము

అనంతపురం జిల్లా ఉరవకొండ ఎమ్మెల్యే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ బుధవారం న్యూఢిల్లీలో కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. మంత్రి కేశవ్ వెంట టీడీపీ పార్లమెంటరీ పార్టీ నేత లావు కృష్ణదేవరాయలు కూడా ఉన్నారు. రాష్ట్ర బడ్జెట్ ను ఇటీవలే ఏపీ ప్రభుత్వం వేసి పెట్టిన నేపథ్యంలో మొదటిసారి మంత్రి పయ్యావుల కేశవ్ ఢిల్లీకి వచ్చి నిర్మల సీతారామన్ ను కలిశారు. ఈ సందర్భంగా ఏపీ ఆర్థిక పరిస్థితులు, కేంద్ర ప్రభుత్వం నుండి సహాయ, సహకారాలపై నిర్మలా సీతారామన్ తో రాష్ట్ర మంత్రి చర్చించారు.



# ఈవీఎం గోడౌన్లను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

ప్రజాభూమి బ్యూరో, అనంతపురము

స్థానిక నగరంలోని పాత ఆర్డీఓ కార్యాలయం కాంపౌండ్ పక్కనున్న ఈవీఎం గోడౌన్లను జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వీ. తనిఖీ చేశారు. ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు త్రైమాసిక తనిఖీల్లో భాగంగా మంగళవారం గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఈవీఎంలను భద్రపరిచిన గోడౌన్లను జిల్లా కలెక్టర్ తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా ఈవీఎం గోడౌన్ లో అంతర్భాగాలను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. అందరి సమక్షంలో ఆయా ఈవీఎం గోదాము లోపల భద్రపరిచిన ఈవీఎం యంత్రాలు, భద్రతా చర్యలను జిల్లా కలెక్టర్ క్షుణ్ణంగా పరిశీలన చేశారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ ఏ.మలోల, తహసిల్దార్ హరికుమార్, కలెక్టరేట్ కోఆర్డినేషన్ సెక్షన్ సూపరింటెండెంట్ యుగేశ్వరి దేవి, ఎన్నికల విభాగం డిప్యూటీ తహసిల్దార్ కనకరాజ్, డిప్యూటీ తహసిల్దార్ దివాకర్ రావు, బిజెపి



ప్రతినిధి ఈశ్వర్ ప్రసాద్, ఆమ్ ఆద్మీ పార్టీ ప్రతినిధి మసూద్ వలీ, వైఎస్సార్సిపి ప్రతినిధి శ్రీనివాసులు, బీఎస్పీ అంజయ్య, టిడిపి ప్రతినిధి నారాయణస్వామి, తదితరులు పాల్గొన్నారు.

# భక్తజన సందోహం మధ్యన అన్నమ్మ దేవి ఊరేగింపు

ప్రజా భూమి, లేపాక్షి

బెంగళూరు నగరానికి చెందిన గ్రామ దేవత అన్నమ్మ దేవి, చోళ సముద్రం చౌడేశ్వరి మాతలను గ్రామంలో భక్తజన సందోహం మధ్యన అంగరంగ వైభవంగా ఊరేగించారు. వీరభద్రాలయ ధర్మకర్తల మండల చైర్మన్ రమానందన్ ఆధ్వర్యంలో అన్నమ్మ దేవిని బెంగళూరు నుండి చోళసముద్రం గ్రామానికి తీసుకువచ్చారు. గత రెండు రోజులుగా గ్రామంలో చౌడేశ్వరి దేవితో పాటు అన్నమ్మ మాతకు కూడా ప్రత్యేక పూజలు నిర్వహించడం జరుగుతోంది. అందులో భాగంగానే రాత్రి ఇద్దరు దేవతామూర్తులను భక్తజన సందోహం మధ్యన చౌడేశ్వరి దేవి ఆలయం నుండి చోళ సముద్రం గ్రామ వీధుల గుండా ఊరేగించి చౌడేశ్వరి ఆలయానికి తీసుకురావడం జరిగింది. ఊరేగింపు సమయంలో తప్పెట్లు, డప్పులు, భజన సంకీర్తనలు పాడుతూ ఊరేగింపు కొనసాగింది. యువత



కేరింతలు కొడుతూ, నాట్యాలు చేస్తూ ముందుకు సాగారు. రాత్రి 8 గంటల నుండి ఉదయం 6 గంటల వరకు అమ్మవార్లను గ్రామ వీధుల గుండా ఊరేగించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు చైర్మన్ కరణం రమానందన్ మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లో ప్రజల్లో భక్తితత్వాన్ని పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. లేపాక్షి వీరభద్ర ఆలయంలో



శివరాత్రి ఉత్సవాలు, దసరా ఉత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగిందన్నారు. పూజా కార్యక్రమాలు ప్రజల్లో ప్రశాంతతను నింపడంతో పాటు సమాజం శాంతియుతంగా మారేందుకు ఈ కార్యక్రమాలు ఎంతగానో ఉపయోగపడతాయని చైర్మన్ రమానందన్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చోళ సముద్రం గ్రామస్తులతోపాటు మండల పరిధిలోని భక్తులు అధిక సంఖ్యలో ఈ పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. బుధవారం అమ్మవారిని విశేష పూజల అనంతరం బెంగళూరుకు తరలించడం జరుగుతుందని రమానందన్ తెలిపారు.

# రెవెన్యూ సమస్యల పరిష్కారంలో జాప్యాన్ని సహించేది లేదు

**-ఇక్కడ ముఖ్యమంత్రి చంద్రబాబు, ఎమ్మెల్యే పరిటాల సునీత ఉన్నారు**
**-అది మర్చిపోయి గతంలో లాగా నిర్లక్ష్యంగా ఉండొద్దు**
**-బండమీదపల్లి రెవెన్యూ సదస్సులో ఎమ్మెల్యే పరిటాల సునీత**
**-సీపీ రోడ్లు, గోకులం షెడ్లను ప్రారంభించిన సునీత**

ప్రజాభూమి, రాప్తాడు:

రెవెన్యూ సమస్యల పరిష్కారంలో జాప్యాన్ని, నిర్లక్ష్యాన్ని సహించేది లేదని ఎమ్మెల్యే పరిటాల సునీత హెచ్చరించారు. ఇక్కడ ముఖ్యమంత్రిగా ఉండేది చంద్రబాబునాయుడు, ఎమ్మెల్యేగా ఉన్నది పరిటాల సునీత అన్నది మర్చిపోవద్దన్నారు. గత ప్రభుత్వంలో లాగా ఇష్టానుసారం రైతుల్ని, ప్రజల్ని ఇబ్బందులు పెడుతుంటే చూస్తూ ఊరుకోమన్నారు. మంగళవారం మండల పరిధిలోని బండమీదపల్లి పంచాయతీలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులో ఆమె పాల్గొన్నారు. రెవెన్యూ అధికారులతో కలిసి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ప్రధానంగా మ్యుటేషన్స్, సర్వే సమస్యలతో పాటు రస్తా వివాదాలు, ఆన్ లైన్ లో మార్పులు చేర్పులు, భాగ పరిష్కారాలలో తలెత్తిన వివాదాలకు సంబంధించిన సమస్యలు ఎక్కువగా వచ్చాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పరిటాల సునీత మాట్లాడుతూ రెవెన్యూ సదస్సుల్ని ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుందని..



ఏదో మొక్కుబడిగా అర్జీలు స్వీకరించాం.. అయిపోయిందన్నట్టుగా ఉండకూడదన్నారు. గ్రామాల్లో రైతులు కూడా చిన్న చిన్న సమస్యల్ని అధికారుల దృష్టికి తీసుకొచ్చి పరిష్కరించుకోవాలన్నారు. అలా కాకుండా ఒక్కసారి పరిష్కారం కాలేదని కోర్టులకు వెళ్తే ఇరువురు నష్టపోతారన్నారు. దీని వలన సమయం వృథా అవుతుందన్నారు. గత ప్రభుత్వంలో అధికారుల నిర్లక్ష్యం వలన సమస్యలు ఎక్కువగా వస్తున్నాయన్నారు. ఇక నుంచి రెవెన్యూ అధికారులు ఎక్కడా నిర్లక్ష్యం వహించిన తగిన చర్యలు ఉంటాయన్నారు. భూసమస్యల పరిష్కారంలో ముఖ్యమంత్రి చంద్రబాబు చాలా సీరియస్ గా ఫోకస్ పెట్టారని.. ఏ చిన్న తప్పును కూడా ఉపేక్షించేది ఉండదన్నారు. ఆన్ లైన్ లో తప్పిదాలను వెంటనే సరిచేయాలన్నారు. గత ప్రభుత్వంలో కక్షపూరితంగా రేషన్ కార్డులు, పింఛన్లు తొలగించారని అలాంటివన్నీ త్వరలోనే పునరుద్ధరిస్తామన్నారు. మరోవైపు ఇళ్ల స్థలాలు లేని వారికి కూడా త్వరలోనే పట్టాలు ఇవ్వడంతో పాటు ఇళ్లు కూడా నిర్మించి ఇస్తామన్నారు. గ్రామంలో ధ్యాన మందిరం కోసం స్థలం కావాలని అడిగారని.. అనువైన ప్రాంతంలో ఐదు సెంట్ల స్థలం సేకరించాలని తహసీల్దార్ కు సూచించారు.

-సీపీ రోడ్లు, గోకులం షెడ్లు ప్రారంభం

బండమీదపల్లి గ్రామంలో 25లక్షల ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో నిర్మించిన సిసి రోడ్లను ఎమ్మెల్యే పరిటాల సునీత ప్రారంభించారు. స్థానిక నాయకులు, అధికారులతో కలిసి రోడ్డు నిర్మాణ తీరుపై ఆరా తీశారు. అలాగే 2.30లక్షలతో నిర్మించిన గోకులం షెడ్లను కూడా ఆమె ప్రారంభించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాప్తాడు నియోజకవర్గంలోని అన్ని పంచాయతీల్లో అభివృద్ధి కార్యక్రమాలు కనిపిస్తున్నాయన్నారు. రానున్న రోజుల్లో ఇంకా ఎక్కువగా నిధులు తీసుకొచ్చి.. గ్రామాల్లో అవసరమైన పనులు చేపడుతామన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ పంపుకొండప్ప ప్రధాన కార్యదర్శి దగ్గుపాటి శ్రీనివాసులు తాసిల్దార్ విజయ్ కుమారి ఆర్ ఐ కరుణాకర్ ,సిఐ శ్రీహర్ష ,నాయకులు డిష్ వెంకట్రాముడు ,రాజేంద్ర ,సుధాకర్ తదితర తెదేపా నాయకులు కార్యకర్తలు అధికారులు పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు .

# మహిళల ఆరోగ్య సమస్యలపై అవగాహన సదస్సు

ప్రజాభూమి, హిందూపురం టౌన్

హిందూపురం పట్టణంలోని ఎస్.డి.జి.ఎస్ కళాశాలలో మహిళా విద్యార్థుల కొరకు పట్టణంలోని ప్రముఖ గైనకాలజిస్ట్ డాక్టర్ అనూష రెడ్డి ఆధ్వర్యంలో మహిళలు ఎదుర్కొంటున్న ఆరోగ్య సమస్యలు, సర్వైకల్ క్యాన్సర్ నివారణ చర్యలపై అవగాహన సదస్సు నిర్వహించినారు. ఈ సందర్భంగా డాక్టర్ అనూష రెడ్డి మాట్లాడుతూ, మారుతున్న నేటి జీవన విధానాల వల్ల గత కొన్ని దశాబ్దాల కాలంగా మహిళలు చాలా ఆరోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నారని, కొన్ని సమస్యలకు సరైన జీవన విధానమే సమాధానమని, మరి కొన్నింటికి భారతదేశంలోనే తయారవుతున్న వ్యాక్సిన్ల ద్వారా నివారణ పొందవచ్చని తెలిపారు.కౌమార దశలోకి ప్రవేశించిన అమ్మాయిల నుంచి మొదలుకొని 40 సంవత్సరాల వయస్సు ఉన్న మహిళలకు స్వదేశంలో తయారు చేసిన వ్యాక్సిన్లను ఇవ్వడం ద్వారా భవిష్యత్తులో ఉత్పన్నమయ్యే దుష్ప్రభావాల నుండి కాపాడవచ్చని చెప్పారు.ఈ ఈ సందర్భంగా




నేటి మహిళలు తీసుకోవలసిన ఆహార నియమాలను, జీవన విధానాలను, శుభ్రత పరిశుభ్రతలను గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో కళాశాల కార్యదర్శి బైసాని రాంప్రసాద్, ఎంబీఏ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఏ నాగేంద్ర కుమార్, డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ జేఎస్వీఎస్ ప్రసాద్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఇంధన పరిరక్షణ అందరి బాధ్యత

## -విద్యుత్ శాఖ ఈఈ భూపతి

ప్రజాభూమి, హిందూపురంటౌన్

ఇంధన పరిరక్షణ మనందరి బాధ్యతని, ఇందన పరిరక్షణకు అందరు దృఢ సంకల్పంతో ఉండాలని విద్యుత్ శాఖ ఈఈ భూపతి పేర్కొన్నారు. జాతీయ ఇంధన సంరక్షణ వారోత్సవాల్లో భాగంగా మంగళవారం పట్టణంలో గృహ, వాణిజ్య సంస్థలు, పరిశ్రమలు, వ్యవసాయ రంగాల్లో ఇంధన పొదుపు చిట్కాలపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు విద్యుత్ శాఖ అధికారులు, సిబ్బంది అవగాహన ప్రచార ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ పట్టణంలోని వాసవీ ధర్మశాల రోడ్డులో ఉన్న పవర్ హౌస్ కార్యాలయం నుండి ప్రారంభమై గాంధీసర్కిల్, ఎన్టీఆర్ సర్కిల్, అంబేద్కర్ సర్కిల్ మీదుగా ఆర్ టిసి బస్టాండ్ ఎదురుగా ఉన్న డిఈ కార్యాలయం వరకు నిర్వహించారు. ఈ సందర్భంగా ఈఈ మాట్లాడుతూ, బొగ్గు, గ్యాస్, క్రూడ్ అయిల్ లాంటి శిలా ఇంధనాలు ఇప్పటికే అతి వేగంగా




తరగిపోతున్నాయన్నారు. వీటిని బాధ్యతగా వాడి రేపటి తరాలకు ఆదర్శంగా నిలవాలన్నారు. అదే విధంగా కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన సూర్య ఘర్ పథకం గురించి వివరించి, ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో డిఈఈలు నాగన్న, జోత్స్న, ఎఈలతో పాటు విద్యుత్ శాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



# విచారణకు హాజరైన పిఏ రాఘవరెడ్డి

## ఐదవ రోజు విచారిస్తున్న పోలీసులు

ప్రజాభూమి, పులివెందుల

ఎంపీ అవినాష్ రెడ్డి పీఏ రాఘవరెడ్డి పోలీసుల ఎదుట విచారణకు మంగళవారం ఐదవ రోజు హాజరయ్యారు. సోషల్ మీడియా పోస్టులకు సంబంధించి వైసీపీ నేత వర్రా రవీంద్రారెడ్డి అరెస్ట్ అయిన నేపథ్యంలో ఆయన ఇచ్చిన వాంగ్మూలం లో రాఘవరెడ్డి పేరు ప్రస్తావించడంతో ఆయనకు పోలీసులు నోటీసులు ఇచ్చారు.ప్రస్తుతం రాఘవ రెడ్డి విచారణ నిమిత్తం పులివెందుల పోలీస్‌స్టేష న్‌కు విచారణ నిమిత్తం హాజరయ్యారు. రాఘవ రెడ్డిని గత కొద్ది రోజులుగా కడప లో నాలుగు రోజులపాటు విచారించారు. ఐదో రోజు అర్బన్ సీఐ నరసింహులు, సింహాద్రిపురం ఎస్ఐ తులసి నాగప్రసాద్ లు విచారణ చేపట్టారు. ఉదయం 11 గంటలకు విచారణకు హాజరైన రాఘవరెడ్డి ని సాయంత్రం వరకు విచారణ చేపట్టలేదు. సాయంత్రం 6 గంటలకు విచారణ చేపట్టారు. విచారణలో సోషల్ మీడియాలో పోస్ట్ ల గురించి, ఇంకా ఎవరికైనా ప్రమేయం గురించి విచారించి నట్లు సమాచారం.

Printed and Published and owned by A.RAMAMOHANREDDY, Printed at Mohaneeswar Publications, D.No.30-251,WARDNO.4,BUDDAYAPALLY VILLAGE, CHINNACHOWK, YSRDISTRICT-516002, ANDHRAPRADESH.and Published from D.No.30-251,WARDNO.4,BUDDAYAPALLY VILLAGE, CHINNACHOWK, YSRDISTRICT-516002, ANDHRAPRADESH Editor :A.RAMAMOHANREDDY,CELL: 9502116677